# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499




సబ్ ఎడిటర్: మహేష్ యాదవ్   తెలంగాణ   ఆంధ్ర ప్రదేశ్   సంపుటి : 2   సంచిక : 201   గురువారం 12-12-2024   పేజీలు : 8   వెల-6




# పెత్తందార్లం కాదు...ప్రజాసేవకులం

## రెండవ జిల్లాల కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



రాష్ట్రంలో ప్రతి అధికారి పెత్తం దారులా కాకుండా ప్రజాసే వకుడిలా పనిచేయాలని, 'పీపుల్ ఫస్ట్' అనేది మన విధానమని, 'హెల్తీ-వెల్తీ-హ్యాపీ' మన నినాదం కావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాల కలెక్టర్లతో అన్నారు. ప్రజా సమస్యలను ఒక అధికా రిలా కాకుండా.. మానవతా కోణంలో చూడాలని చెప్పారు. ప్రజలతో మన ప్రవర్తన మర్యాద పూర్వకంగా ఉండా లని, మనం మంచి పనులు చేస్తే ప్రజలు కచ్చితంగా అభినందిస్తారని ముఖ్య మంత్రి అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా సమస్యలు తెలుసుకోవడం, ప్రజల వినతుల వేగంగా పరిష్కరించడం అధికారుల ప్రథమ ప్రాధామ్యాలుగా ఉండాలన్నారు. బుధవారం సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని శాఖల కార్యదర్శులు, విభాగాధిపతులు, 26 జిల్లాలకు చెందిన కలెక్టర్లతో రెండవ జిల్లా కలెక్టర్ల సమావేశం నిర్వహించిన ముఖ్యమంత్రి గడిచిన 6 నెలల పాలనపైనా, భవిష్యత్ ప్రణాళికలపైనా చర్చించారు.

2లో



అమరావతి, డిసెంబర్ 11 పల్లె వెలుగు

**'పీపుల్ ఫస్ట్' మన విధానం**
**హెల్తీ, వెల్తీ, హ్యాపీ మన నినాదం**
**మానవీయ కోణంలో సమస్యల పరిష్కారం**
**వైసీపీ హయాంలో పోర్టులు, సెజ్‌లు కూడా కబ్జాలే**
**గూగుల్‌తో ఎంవోయూ గేమ్ చేంజర్‌లే**
**13న స్వరా?ంధ్ర -2047 డాక్యుమెంట్ విడుదల**
**పాలనలో మరింత వేగం పెంచుదాం**

# అందరూ వాళ్ల మనుషులే
# మరి బియ్యం ఎలా వస్తున్నాయి?

**ఉమ్మడి ప్రకాశం జిల్లా నేతలతో జగన్ సమావేశం**
**కాకినాడ పోర్టు-బియ్యం అంశంపై వ్యాఖ్యలు**
**పయ్యావుల వియ్యంకుడు బియ్యం ఎగుమతిలో నెంబర్ అని వెల్లడి**



కాకినాడ పోర్ట్ నుంచి రేషన్ బియ్యం స్మగ్లింగ్ జరుగుతోందని, దీనికి మూలాలు వైసీపీ ప్రభుత్వ హయాంలోనే మొదలయ్యాయని కూటమి నేతలు ఆరోపిస్తుండడం తెలిసిందే. దీనిపై మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ స్పందించారు.

అధికారంలో ఉన్న ప్రభుత్వం వాళ్లదే, మంత్రులు వాళ్లే, అధికారులు వాళ్ల మనుషులే, వాళ్లే చెక్ పోస్టులు ఏర్పాటు చేసుకున్నారు, పోర్టులో కస్టమ్స్ సిబ్బంది వాళ్ల మనుషులే, భద్రతా సిబ్బంది కూడా వాళ్ల మనుషులే... అయినప్పటికీ బియ్యం తరలిపోతున్నాయంటే ఎవరు కారణం? ఆరు నెలలుగా కూటమి పాలన జరుగుతున్నా చెక్ పోస్టులు దాటుకుని మరీ బియ్యం వస్తున్నాయంటే దీని వెనుక ఎవరున్నారు? అని ప్రశ్నించారు. మంత్రి పయ్యావుల కేశవ్ వియ్యంకుడు బియ్యం ఎక్స్ పోర్ట్ లో నెంబర్ వన్ గా ఉన్నారు... ఇటీవల పోర్టులో డిప్యూటీ సీఎం తనిఖీలు చేశారంటున్నారు... కానీ పయ్యావుల వియ్యంకుడు ఎగుమతులు చేస్తున్న ఆ షిప్ ను మాత్రం తనిఖీ చేయలేదు అంటూ జగన్ ఆరోపించారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వెనుక చంద్రబాబు కృషి ఉంది: కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల కాన్సెప్ట్ వెనుక చంద్రబాబు ఉన్నారని వెల్లడి**
**చంద్రబాబు దార్శనికత వల్లే శంషాబాద్ విమానాశ్రయం సాధ్యమైందని వ్యాఖ్య**
**విమానాశ్రయం అంటే రవాణా సౌకర్యమే కాదు... ఉపాధి మార్గం కూడా అన్న కేంద్రమంత్రి**

2లో




హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వెనుక ఏపీ సీఎం చంద్రబాబు క ృషి ఉందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. అప్పట్లో 5 వేల ఎకరాల భూసేకరణ అంటే సామాన్యమైన విషయం కాదన్నారు. గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్ పోర్టుల కాన్సెప్ట్ వెనుక చంద్రబాబు ఉన్నారని తెలిపారు. ఆయన దార్శనికత వల్లే శంషాబాద్ విమానాశ్రయం సాధ్యమైందన్నారు. దేశాభివ ృద్ధిని నడిపించేది ఐటీ రంగమే అని చంద్రబాబు ఇప్పటికీ నమ్ముతారన్నారు. శంషాబాద్‌లోని నోవాటెల్‌లో ఎయిర్‌పోర్ట్ ప్రిడిక్టివ్ ఆపరేషన్ సెంటర్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు

## విశాఖలో నలుగురు విద్యార్థులు హాస్టల్ నుంచి పరార్

**లక్కీ భాస్కర్ సినిమాతో ప్రభావితులైన విద్యార్థులు**
**అందులో హీరోలా ఇళ్లు, కార్లు సంపాదిస్తామంటూ వెళ్లిపోయిన వైనం**
**కేసు నమోదు చేసుకున్న పోలీసులు**

2లో



## గూగుల్ 'ఇయర్ ఇన్ సెర్చ్ 2024' విడుదల

**రెండోస్థానంలో బీహార్ సీఎం నితీశ్ కుమార్**
**నాలుగో స్థానంలో టీమిండియా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా**
**ఐదో స్థానంలో పవన్ కల్యాణ్... మోడల్ పూనం పాండేకు ఏడోస్థానం**

2లో




# అభివృద్ధికి మరో మెట్టు !

**స్వరా?ంధ్ర 2047 లక్ష్యంగా ప్లాన్**
**జీవీపీలో జిల్లాకు 10వ స్థానం**
**జనవరి నుంచి జన్మభూమి**
**పలు అంశాలపై తీవ్రంగా చర్చ**

2లో

సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వం లోని టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం స్వరా?ంధ్ర 2047 లక్ష్యంగా జిల్లా అభి వ ృద్ధి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. జిల్లా స్థాయిలో నియోజకవర్గావారీ ఐదేళ్ల ప్రణాళికలు రూపొందించడానికి సన్నద్ధమవుతు న్నారు. ప్రతి ఏటా 15 శాతం వ ృద్ధిరేటు ఉం డేలా ప్లాన్ చేస్తున్నారు.



## అధికారమిస్తే అస్థిత్వాన్ని దెబ్బతీస్తారా?: రాహుల్ గాంధీకి కేటీఆర్ లేఖ

**తెలంగాణ బతుకు ఛిద్రమవుతుంటే ప్రేక్షక పాత్ర వహిస్తారా? అని నిలదీత**
**కాంగ్రెస్ పాలనలో అందరూ బాధితులే అయ్యారని విమర్శ**
**బీఆర్ఎస్ తలుచుకుంటే రాజీవ్, ఇందిరా గాంధీ విగ్రహాలు ఉండేవా? అని ఆగ్రహం**

2లో



# పెత్తందార్లం కాదు.. ప్రజాసేవకులం






**మార్పు మొదలైంది.. వెలుగులు చూస్తున్నాం :**

ఆరు నెలల్లో మనమంతా రెండోసారి సమావేశం అయ్యామని అయితే మొదటి సమావేశానికి రెండవ సమావేశానికి స్పష్టమైన పురోగతి కనిపిస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. మొదటి సమావేశం నాటికి రాష్ట్రంలో చీకట్లు నెలకొనగా, అవి మెల్లిగా పోయి రెండో సమావేశం కల్లా వెలుగు రావడం మొదలైందని చెప్పారు. సాధారణ పరిస్థితులు నెలకొన్న రాష్ట్రాన్ని నడిపించడం సులభంగానే ఉంటుందని, విధ్వంసం జరిగిన రాష్ట్రంలో పాలన సాగించాలంటే ఎన్నో సవాళ్లు ఎదుర్కోవాల్సి వస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. గత ప్రభుత్వం రూ. పది లక్షల కోట్ల పైనే అప్పులు-బకాయిలు మిగిల్చి వెళ్లడమే కాదు, రెండేళ్ల పాటు రాష్ట్రానికి వచ్చే నిధులను ముందుగానే వాడేసిందని ముఖ్యమంత్రి అన్నారు. ప్రభుత్వ యంత్రాంగానికి జీతాలు ఇవ్వలేని పరిస్థితుల నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించామని, సంక్షేమం-అభివృద్ధి వైపు వడిగా అడుగులు వేస్తున్నామని చెప్పారు. గత పాలకులు పోర్టులు, సెజ్‌లు కూడా కబ్జా చేశారని.. ఇలా అన్నింటినీ ఒకొక్కటిగా సరిదిద్దుతున్నామని.. ఇందులో జిల్లాల కలెక్టర్లు చురుకైన పాత్ర పోషించాలని చెప్పారు. పీ 4 పాలసీ, జీరో పావర్టీ, ఉద్యోగాలకల్పన, జనాభావ ృద్ధి, జల సంరక్షణ, వ్యవసాయంలో పెట్టుబడి తగ్గించడం %--% రైతులకు లాభాలు పెంచడం.. తదితర అంశాలపై ప్రత్యేకంగా ద ృష్టిపెట్టాలని సూచించారు.

**కూకటి వేళ్లతో సహా తొలగించండి :**

గత ప్రభుత్వంలో భూ అక్రమాలు, లిక్కర్ మాఫియా, ఇసుక దోపిడీ, గంజాయి సాగు, డ్రగ్స్ సరఫరా, ఎర్రచందనం స్మగ్లింగ్, రేషన్ బియ్యం విదేశాలకు అక్రమ రవాణా.. ఇలా అన్ని మూలాల్లోకి మాఫియా వెళ్లిపోయిందని.., ఇప్పుడు వాటిని కూకటి వేళ్లతో సహా తొలిగించాల్సిన బాధ్యత జిల్లాల కలెక్టర్లపైనే ఉందని ముఖ్యమంత్రి అన్నారు. ఎక్కడా గత ప్రభుత్వ పాలనకు సంబంధించిన ఆనవాళ్లు కనిపించకూడదని, ఏపీ బ్రాండ్‌ను దెబ్బతీసిన వారిని క్షమించొద్దని, విశ్వసనీయతను - నమ్మకాన్ని తిరిగి నిలబెట్టి రాష్ట్రానికి బ్రాండ్ ఇమేజ్ తీసుకురావాలని ముఖ్యమంత్రి మార్గదర్శనం చేశారు.

**నిరూపించుకునే అవకాశమిస్తున్నాం :**

పాలనలో కూడా 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' రావాలని, ప్రభుత్వ నిర?యాలను వేగంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. జిల్లాల కలెక్టర్లు ఒకరితో ఒకరు పోటీ పడితేనే ఫలితాలు ఆశించినట్టుగా వస్తాయన్నారు. మిమ్మల్ని మీరు నిరూపించుకునేందుకు అందరికీ అవకాశం ఇస్తున్నానని ముఖ్యమంత్రి చెప్పారు. జిల్లాకు ఏడు నియోజకవర్గాలే ఉన్నందున పాలన సులభతరమేనని, మానవ వనరుల అభివ ృద్ధి నుంచి శాంతి భద్రతల అమలు వరకు అన్నింటా సమర్ధత చూపాలన్నారు. డబ్బులు లేవని అభివ ృద్ధి పనులు ఆపొద్దని, వినూత్నంగా ఆలోచించి ముందుకు సాగాలని, వచ్చే కలెక్టర్ల సమావేశం నాటికి పరిపూర?త రావాలన్నారు. పనిచేయని వాళ్లతో పనిచేయించాలని.. అవసరమైతే కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లకు చెప్పారు.

**ఫలితాలు ఆలస్యమైనా కర్తవ్యం మరవొద్దు :**

కొన్నిసార్లు ఫలితాలు వెంటనే రాకపోవచ్చని, అలా అని నిరుత్సాహ పడకుండా పనిచేస్తే ఎప్పటికైనా అనుకున్నది సాధిస్తామని... ఇటీవల ఐటీ, మానవ వనరుల అభివ ృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ అమెరికా పర్యటనను ముఖ్యమంత్రి ఇందుకు ఉదహరించారు. లోకేష్ అమెరికా పర్యటన ఫలితంగా ఇప్పుడు రాష్ట్రానికి గూగుల్ వంటి సంస్థ విశాఖపట్నం రావాలని నిర?యించిందని చెప్పారు. ఇందుకు సంబంధించి బుధవారం గూగుల్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూ చేసుకుందన్నారు. రాష్ట్రంలోని యువతతో సహా అందరికీ డిసెంబర్ 11 ఎప్పటికీ గుర్తుండిపోతుందని అన్నారు. గూగుల్‌తో ఎంవోయూ ద్వారా విశాఖపట్నం రూపురేఖలు మారి, రాష్ట్రానికి గేమ్ చేంజర్ అవుతుందన్నారు. డేటా సెంటర్‌తో పాటు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, సీ కేబుల్ వంటివి వస్తే ప్రపంచం చూపు విశాఖ వైపు ఉంటుందన్నారు. నాలెడ్జ్ సొసైటీగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలి అనుకుంటున్నామని, ఆర్టీజీఎస్‌తో గూగుల్‌ని అనుసంధానం చేస్తున్నట్టు, ఇది ప్రభుత్వంలో పెద్ద మార్పు తీసుకువస్తుందని అన్నారు.

**మారిన పరిస్థితులతో భారీగా పెట్టుబడులు :**

అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితిపై 7 శ్వేత పత్రాలు విడుదల చేశామని, 20 పాలసీలు తీసుకువచ్చామని.. ఇవన్నీ చూసి రూ. 4 లక్షల కోట్ల వరకు పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని, వీటి ద్వారా 4 లక్షల ఉద్యోగావకాశాలు కలుగుతాయని వివరించారు. అమరావతి అభివ ృద్ధికి రూ. 31 వేల కోట్లు సమకూర్చామని, పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఒకేరోజు గ్రామ సభలు నిర్వహించడం ద్వారా గ్రామాల్లో తలపెట్టిన వివిధ అభివ ృద్ధి పనులను వచ్చే సంక్రాంతి నాటికి పూర్తయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు.

**పింఛన్ల పంపిణీలో మనదే రికార్డు :**

దేశంలో మరే రాష్ట్రంలోనూ లేనంతగా 64 లక్షల మంది పేదలకు పింఛన్లు ఇస్తున్నామని, ప్రతీ ఏడాది 33 వేల కోట్లు ఇందుకోసం ఖర్చు చేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. దీపం -2 కింద ఇప్పటికే 40 లక్షల సిలండర్లు పేద కుటుంబాలకు అందించామని అన్నారు. రాష్ట్రంలో 199 అన్న కేంటిన్లు ఏర్పాటు చేశామన్నారు. 43 వేల పాఠశాలల్లో కోటి 20 లక్షల మందితో నిర్వహించిన పేరెంట్స్ %--% టీచర్స్ మీటింగ్ విజయవంతమైందని, 16 వేలకు పైగా ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి త్వరలో మెగా డీఎస్సీ నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు.

**రెవెన్యూ సదస్సులతో శాశ్వత పరిష్కారం :**

ప్రజల నుంచి మనకు వచ్చే వినతుల్లో అత్యధికంగా 60 శాతం భూసంబంధితమైనవే ఉంటున్నాయని అందుకే భూ సమస్యలు పరిష్కరించేందుకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామని, ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్ యాక్టును తీసుకువచ్చామని ముఖ్యమంత్రి చెప్పారు. దీనిని ద ృష్టిలో పెట్టుకుని జిల్లాల కలెక్టర్లు రెవెన్యూ సదస్సులను నామమాత్రంగా కాకుండా, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలు పదే పదే అర్జీలు పట్టుకుని తిరిగే పరిస్థితి పోవాలని, బాధిత వర్గాలకు ఎలా న్యాయం చేయాలనేది అధికారులు ఆలోచించి పనిచేయాలని ముఖ్యమంత్రి అన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో ప్రస్తుతం పని చేస్తున్న విధానంతో మార్పు రాదని, తనకు వచ్చిన అర్జీని ఆర్డీవో తాసీల్దార్‌కు పంపితే సమస్య పరిష్కరించినట్లు కాదన్నారు. సంత ృప్తికరమైన పరిష్కారం చూపితేనే ప్రజల నుంచి సానుకూలత వస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఎన్నిసార్లు తిరిగినా సమస్య పరిష్కారం కాకపోతే ప్రజల్లో వ్యతిరేకత మొదలు అవుతుందన్నారు.

**సంక్రాంతి కల్లా రహదారుల మరమ్మతులు :**

ధాన్యం సేకరణ వేగంగా జరుగుతోందని, 48 గంటల్లో డబ్బులు జమ చేస్తున్నామని, ఐదేళ్లలో పాడైన రోడ్లన్నింటికీ మరమ్మతులు చేస్తున్నామని.. సంక్రాంతి కల్లా గుంతలు పూడుస్తామని ముఖ్యమంత్రి అన్నారు. గూగుల్ సాయంతో విశాఖ ఏజెన్సీలో గంజాయి సాగును కనుగొన్నామని, సాయిల్ టెస్టింగ్, సాయిల్ హెల్త్ వంటి వాటికి కూడా టెక్నాలజీ సాయం తీసుకుంటామన్నారు.

**స్వరా?ంధ్ర %--% 2047 విజన్‌తో పాలన :**

స్వరా?ంధ్ర విజన్ %--% 2047ను ఈనెల 13న ఆవిష్కరిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రం, జిల్లా, మండలం, పంచాయతీ స్థాయిలో విజన్ రూపొందించామని దాని ఆధారంగా పాలన సాగాలన్నారు. 15 శాతం వ ృద్ధి రేటును లక్ష్యంగా పెట్టుకుని జిల్లాల కలెక్టర్లు ఫలితాలు రాబట్టాల్సి ఉంటుందన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశాలకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో సహా, మంత్రులు హాజరయ్యారు.

## అభివృద్ధికి మరో అడుగు!


ఈ నేప?థ్యంలో రాజధాని అమరావతిలో బుధవారం, గురు వారం సీఎం నారా చంద్రబాబు జిల్లా కలె క్టర్లతో పలు అంశాలపై చర్చించనున్నారు. ఇప్పటి వరకూ జిల్లా ప్రగతి, జిల్లాలోని సమ స్యలు, వాటి పరిష్కాలు, పథకాలు అమలు తీరు, అవసరాలు, వంటివాటిపై చర్చించడం తో పాటు భవిష్యత్‌లో చేయవలసిన పను లపై కూడా కూలంకషంగా చర్చించి నిర?యాలు తీసుకోకున్నారు. వ్యవసాయం, పరిశ్రమలు, సేవల రంగాల్లో ఉత్పత్తి విలువ మొత్తాన్ని జీవీఏ అంటారు.

జీవీఏ నుంచి ఉత్పత్తి సబ్సిడీలను తీసి వేస్తే జీడీపీ వస్తుం ది. మన జిల్లాకు సంబంధించి వ్యవసాయ అనుబంధ రంగాల్లో గ్రాస్ వేల్యూ యాడెడ్ (జీవీఏ)లో జిల్లా 7వ స్థానంలో ఉంది. 18,740 కోట్లు జీవీఏ ఉంది. పరిశ్రమ రం గంలో జీవీఏ రూ.9,019 కోట్లు, రాష్ట్రస్థాయిలో జిల్లాకు 2.86 శాతం.ఇది 14వ స్థానం. సేవల రంగంలో జీవీఏ రూ.20,873 కోట్లు, ఇది 4.34 శాతం.8వ స్థానం. మొత్తం ఈ మూడు రం గాల జీవీఏ రూ.48,633 కోట్లు. రాష్ట్ర వాటాలో 3.97 శాతం. మొత్తం 10వ ర్యాంకులో ఉంది. జీడీపీ 2022- 23లో రూ.51,805 కోట్లుగా ఉండగా 2028-29 నాటికి 1,15,583కు పెరగ నుంది. జిల్లాలో కొత్తగా పీఎంఎవై కింద అర్బన్ ప్రాంతంలో 3666, గ్రామీణ ప్రాం తంలో 3823 ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టారు. వీటిని జనవరి 1 నుంచి మార్చి 31లోపు పూర్తిచేయనున్నారు.ఇప్పటికే జిల్లాలో జరుగు తున్న ఇళ్ల నిర్మాణం పై కలెక్టర్ పూర్తి మోనటరింగ్ చేసి సకాలంలో లక్ష్యాలు చేరేలా నిర?యాలు తీసుకుంటున్నారు. రికార్డుల ప్రకా రం జిల్లాలో 1,69,908 మిస్సింగ్ కేసులు ఉండగా ఇప్పటి వరకూ 9906పై యాక్షన్ తీసుకున్నారు.ఇంకా 1,60,002 పరిశీలించాల్సి ఉంది. ఎన్‌పీసీఐకు సంబంధించి జిల్లాలో 2,29,375 మంది బ్యాంక్ ఖాతాలతో లింక్ కాలేదు.ఇంత వరకూ 2,24,154కు సంబం ధించి చర్యలు తీసుకున్నారు. 5222 పెం డింగ్‌లో ఉన్నాయి. జిల్లాలో హౌస్ ఇమేజ్, జియో కోఆర్డినేషన్‌కు సంబం?ధించి జిల్లాలో 6,55,850 హౌస్ హెూల్డ్స్ ఉండగా 6,25,964 పూర్తయ్యాయి. 29,909 పెండింగ్‌లో ఉన్నాయి. జిల్లాలో 95.44 శాతం పూర్తయింది.జిల్లాలో 49,189 మంది పిల్లలకు ఆధార్‌కార్డు గుర్తింపు లేనట్టు గుర్తించి 3707 మందిని ఇప్పటికే ఆధార్‌లో నమోదు చేయించారు. ఇంకా 45,482 నమోదు కావలసి ఉంది. జిల్లాలో వ్యవసాయ సహకార పరపతి సంఘాలు 107 ఉండగా 104 సొసైటీలలో ఇప్పటికే రికార్డు లన్నీ కంప్యూటరీకరించారు. ఇంకా మూడు కంప్యూటరీకరించవలసి ఉంది.

**రెండు రోజులు చర్చించే అంశాలివే!**

సీఎంతో జరిగే కలెక్టర్ల మీటింగ్‌లో పాల్గొన డానికి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, ఎస్పీ నర సింహకిశోర్ ఇప్పటికే అమరావతి వెళ్లారు. రెండు రోజుల పాటు కానారేన్స్ జరగనుంది. మొదటి రోజు వ్యవసాయం, సహకారం, హార్టి కల్చరల్, పశు సంవర్ధక, మ త్స్య,ఆక్వా, సివిల్ సప్లయిస్, ఫారెస్ట్, జలవ నరుల శాఖ, పంచాయతీరాజ్, గ్రామీణా భివ ృద్ధి, ఉపాధి హామీ పథకం,సెర్ప్, ఆర్ డబ్ల్యుఎస్,అర్బన్ డెవలపెంట్, శాంతిభద్ర తలపై సమీక్షిస్తారు. రెండో రోజు పరిశ్రమలు, ఐటి, విద్యుత్, టూరి జం, హెచ్‌ఆర్‌డీ,స్కిల్ డెవలప్‌మెంట్ హౌసిం గ్, బీసీ, మైనార్టీ, విమె న్ వెలోరే, మైన్స్, ఎక్సయిజ్ వంటి వాటిపై సమీక్షిస్తారు. ముఖ్యంగా ఉచిత ఇసుక మీద చర్చించే అవ కాశం ఉంది.జనవరి నుంచి జన్మ భూమి కార్యక్రమాన్ని మళ్లీ మొదలుపెట్టే అ వకాశాలపై ప్రస్తావించనున్నట్టు సమాచారం.



## శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వెనుక చంద్రబాబు కృషి ఉంది: కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

. ఈ సందరరేగా మాట్లాడుతూ... విమానాశ్రయాల నిర్వహణలో సరికొత్త సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. దేశంలోని 24 విమానాశ్రయాల్లో డిజియాత్ర టెక్నాలజీని వాడుతున్నామన్నారు. డేటా ఎనలిటిక్స్‌ను ఉపయోగించి మరింత మెరుగైన సేవలను అందిస్తామన్నారు. విమానాశ్రయం అంటే కేవలం రవాణా సౌకర్యం మాత్రమే కాదన్నారు. విమానాశ్రయం ఉపాధి మార్గం... సాంస్క ృతిక కేంద్రం కూడా అన్నారు.

ప్రపంచమంతా ఇప్పుడు భారత్ వైపు చూస్తోందన్నారు. వరంగల్, భోగాపురం ఎయిర్ పోర్టులను పూర్తి చేయాల్సి ఉందన్నారు. భోగాపురం విమానాశ్రయం 2026 జూన్ కల్లా పూర్తవుతుందన్నారు. మరో ఐదేళ్లలో 50 విమానాశ్రయాలను పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.

## విశాఖలో నలుగురు విద్యార్థులు హాస్టల్ నుంచి పరార్

ఇటీవల వచ్చిన లక్కీ భాస్కర్ సినిమా చూసి, అందులో హీరోలాగా తాము కూడా భారీగా డబ్బు సంపాదించాలని విశాఖలో నలుగురు విద్యార్థులు హాస్టల్ నుంచి పరారైన సంగతి తెలిసిందే. ఆ నలుగురు విద్యార్థులు విశాఖలోని సెయింట్ ఆన్స్ హైస్కూల్లో చదువుతున్నారు. వారు హాస్టల్ నుంచి పారిపోయిన విజువల్స్ తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

ఈ ఘటనకు సంబంధించి సీసీటీవీ ఫుటేజి వీడియో సోషల్ మీడియాలో దర్శనమిస్తోంది. ముందు తమ బ్యాగులు బయటకు విసిరేసిన విద్యార్థులు, ఆ తర్వాత ఒక్కొక్కరుగా గేటు దూకి పారిపోయారు. వారు, రోడ్డుపై పరుగులు తీస్తున్న ద ృశ్యాలు కూడా మరో సీసీ కెమెరాలో రికార్డయ్యాయి.

కాగా, విద్యార్థుల అద ృశ్యంపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు.

## గూగుల్ 'ఇయర్ ఇన్ సెర్చ్ 2024' విడుదల

రాజకీయ రంగంలోకి ప్రవేశించి తొలిసారే సత్తా చాటిన ప్రముఖ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ గురించి ఈ ఏడాది గూగుల్‌లో తెగ వెతికేశారట. ఈ మేరకు గూగుల్ 'ఇయర్ ఇన్ సెర్చ్ 2024' రిపోర్టు వెల్లడించింది. బీజేపీ నేత, ఇండియా రెజ్లింగ్ ఫెడరేషన్ అప్పటి చీఫ్ బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌కు వ్యతిరేకంగా గతేడాది సహ ఒలింపియన్లు అయిన సాక్షి మాలిక్, బజరంగ్ పూనియాతో కలిసి ఫొగాట్ ఆందోళనకు దిగారు.

ఈ ఏడాది జరిగిన పారిస్ ఒలింపిక్స్‌లో ఫొగాట్ ఫైనల్‌కు చేరుకున్నా అధిక బరువు కారణంగా బౌట్ నుంచి వైదొలగాల్సి వచ్చింది. దీనిపై కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్‌లో ఫొగాట్ ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. పారిస్ నుంచి భారత్ చేరుకున్న తర్వాత ఆమె కాంగ్రెస్‌లో చేరి ఇటీవల జరిగిన ఎన్నికల్లో హర్యానా నుంచి బరిలోకి దిగారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడినప్పటికీ జులానా స్థానం నుంచి పోటీ చేసిన ఫొగాట్ మాత్రం విజయం సాధించారు. ఈ నేపథ్యంలో ఆమె గురించి తెలుసుకోవాలన్న ఉత్సుకతతో ఎక్కువమంది గూగుల్‌లో ఫొగాట్ గురించి సెర్చ్ చేశారు.

ఇక, గూగుల్‌లో అత్యధికమంది వెతికిన వారిలో బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ రెండోస్థానంలో ఉన్నారు. ఎన్నికలకు ముందు బీజేపీ సారథ్యంలోని ఎన్‌డీఏతో నితీశ్ కుమార్ మళ్లీ చేతులు కలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో ఆయన పార్టీ జేడీయూ 12 స్థానాలు సాధించి కేంద్రంలోని కూటమి ప్రభుత్వంలో కీలకంగా మారింది. ఆ తర్వాతి స్థానంలో లోక్ జనశక్తి పార్టీ (రాం విలాస్) చీఫ్ చిరాగ్ పాశ్వాన్ మూడో స్థానంలో నిలిచారు. బీజేపీ నేత ృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వంలో చిరాగ్ పాశ్వాన్ ప్రస్తుతం కేంద్రమంత్రిగా ఉన్నారు.

ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ సారథ్య బాధ్యతలు చేపట్టిన టీమిండియా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా నాలుగో స్థానంలో నిలిచాడు. జూన్‌లో జరిగిన టీ20 ప్రపంచకప్‌లో సౌతాఫ్రికాతో జరిగిన ఫైనల్‌లో పాండ్యా చివరి ఓవర్ వేసి భారత జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ఐదో స్థానంలో నిలిచారు. ఆ తర్వాతి స్థానాల్లో వరుసగా శశాంక్ సింగ్ (క్రికెటర్), పూనం పాండే (మోడల్), రాధిక మర్చంట్ (వ్యాపారవేత్త), అభిషేక్ శర్మ (క్రికెటర్), లక్ష్య సేన్ (బ్యాడ్మింటన్ ఆటగాడు) ఉన్నారు.

## అధికారమిస్తే అస్థిత్వాన్ని దెబ్బతీస్తారా?: రాహుల్ గాంధీకి కేటీఆర్ లేఖ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఫిర్యాదు చేస్తూ లోక్ సభ ప్రతిపక్ష నేత, ఏఐసీసీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేఖ రాశారు. నమ్మి అధికారమిస్తే తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీస్తున్నారని ఆ లేఖలో మండిపడ్డారు. తెలంగాణ బతుకు ఛిద్రమవుతుంటే ప్రేక్షక పాత్ర వహిస్తారా? అని రాహుల్ గాంధీని నిలదీశారు.

ఆరు గ్యారెంటీలు సహా ఇచ్చిన హామీలు పత్తా లేకుండా పోయాయన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతుల నుంచి ఆడబిడ్డల వరకు... వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామిక వర్గం వరకు అందరూ బాధితులే అన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇంటింటా నిర్బంధమేనని... అన్ని రంగాల్లో సంక్షోభం నెలకొందన్నారు.

బీఆర్ఎస్ పదేళ్లలో పేదల బతుకులు మార్చడమే కానీ పేర్లు మార్చలేదన్నారు. కానీ కాంగ్రెస్ అన్నింటినీ మారుస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్ తలుచుకుంటే రాజీవ్, ఇందిరా గాంధీ విగ్రహాలు ఉండేవా? అని ప్రశ్నించారు. ఇలాంటి సంస్క ృతికి సీఎం ఫుల్ స్టాప్ పెట్టకుంటే జరగబోయేది అదేనని హెచ్చరించారు.



# అర్హులైన పేదలకు ఇల్లు కట్టిస్తాం డోన్ ఎంఎల్ఏ కోట్ల.







## ఎంపిపి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డోన్ ఎంఎల్ఏ కోట్ల. బిల్ల స్వర్గ గుహలను సందర్శించిన డోన్ ఎంఎల్ఏ కోట్ల.

**బేతంచెర్ల డిసెంబర్ 11పల్లె వెలుగు** బేతంచెర్ల పట్టణంలోని ఆర్ %డ% బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన సమావేశం నకు బుధవారం నాడు డోన్ నియోజక వర్గం శాసన సభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ నియోజక వర్గం లోని బేతంచెర్ల, డోన్, ప్యాపిలి మండలాల లోని అర్హులైన పేదప్రజలకు, మన ప్రభుత్వం ఇల్లు మంజూరు చేయడం జరుగు తుందన్నారు. స్వంత స్థలము కలిగి ఉండి,అర్హులైన పట్టణ పేదలకు 2 లక్షల 50 వేలు, గ్రామీణ పేదలకు 1 లక్ష 80 వేలు రూపాయలును,ఇల్లను నిర్మించుట కొరకు, మన ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందని తెలిపారు.ఈ అవకాశాన్ని అర్హులైన పేదలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.మన ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని అన్నారు. అనంతరం బేతంచెర్ల పట్టణం హనుమాన్ నగర్ కాలనీలో ఉన్న, ఎంపిపి స్కూల్ ను ఎంఎల్ఏ ఆకస్మికంగా తనిఖీ చేశారు.మధ్యాహ్నభోజనం విద్యార్థులకు మంచిగా, రుచికరమైన భోజనం పెడుతున్నారా? అని,స్కూల్ హెడ్ మాస్టార్ ను, నిర్వాహకులను ప్రశ్నించారు.రికార్ధులను పరిశీలించారు. స్కూల్ ను మరియు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు అనం తరం మండల పరిధిలోని కనుమ క్రింది కొట్టాల గ్రామ సమీపంలో ఉన్న, బిల్ల స్వర్గ గుహలను సందర్శించారు. ఈ కార్యక్రమాలలో టిడిపి మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య,టిడిపి సీనియర్ నాయకురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మి,మాజీ ఎంపీపీ బి.సోమ శేఖర్ రెడ్డి,మండల, పట్టణ స్థాయి అధికారులు, టిడిపిముఖ్య నాయకులు తిరుమలేష్ చౌదరి రవీంద్ర నాయక్, మేకల నాగరాజు, రూబెన్, రామ్మూర్తి,రామక ృష? మరియు ముస్లిమ్ మైనార్టీ నాయకులు,టిడిపి నాయకులు కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# మోహన్ బాబు పై క్రిమినల్ కేసులను నమోదు చేయాలి

**- జర్నలిస్టుల పై దాడులు అరికట్టాలి**

**- జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలి**

**కర్నూలు, పల్లె వెలుగు....** వార్త కవరేజ్ కు వెల్లిన జర్నలిస్టుల పై దాడి చేసిన సినీ నటుడు మోహన్ బాబు పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఐజేయూ జాతీయ సమితి సభ్యులు జే కొండప్ప, కే నాగరాజు, ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (%ూూఖఔజీ%) జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎన్ వీ సుబ్బయ్య, జిల్లా గౌరవ సలహాదారులు వైవీ క ృషా? రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఈ.ఎన్.రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి బీ సుంకన్న, జిల్లా కోశాధికారి అంజి, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ నాయకులు హరికిషన్, మధుసూదన్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు దస్తగిరి, సహాయ కార్యదర్శులు శివ రాజ్ కుమార్, అవినాష్, వెంకటేష్ డిమాండ్ చేశారు. హైదారాబాద్ లోని మోహన్ బాబు ఇంటి వద్ద కవరేజ్ కు వెళ్లిన టీవీ 9 రిపోర్టర్ పై మోహన్ బాబు దాడి చేసిన ఘటన ను తీవ్రంగా ఖండించారు. ఈ సందరరేగా మీడియాతో మాట్లాడుతూ జల్ పల్లి లోని మోహన్ బాబు ఇంటి వద్ద గొడవ జరుగుతుందని సమాచారం రావడం తో మీడియా ప్రతినిధులు వెళ్ళడం జరిగిందన్నారు. అక్కడ జరుగుతున్న గొడవను కవర్ చేస్తున్న టీవీ9 రిపోర్టర్ మైక్ లాక్కొని కొట్టడం వల్ల రిపోర్టర్ తీవ్రంగా గాయపడ్డారని అన్నారు. నటుడిగా, సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న మోహన్ బాబు కుటుంబంలో జరుగుతున్న గొడవలకు సహనం కోల్పోయి రిపోర్టర్ల మీద దాడి చేయడం దారుణమన్నారు. కుటుంబ సమస్యను సరిదిద్దుకోలేక జర్నలిస్టుల పై ప్రతాపం చూపించడం ఏంటని ప్రశ్నించారు. వార్తలను కవర్ చేస్తే జర్నలిస్టుల పై దాడులు చేయడం ఫ్యాషన్ అయిపోయిందని మండిపడ్డారు. జర్నలిస్టుల పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే భవిష్యత్ లో జర్నలిస్టుల పై దాడి చేయాలంటే భయపడే విధంగా చట్టాలు చేయాలని, అప్పుడే జర్నలిస్టుల పై దాడులు అవుతాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ దిశగా జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు.తీసుకురావాలని కోరారు. అలాగే మోహన్ బాబు పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉద ృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మధు వీడియో జర్నలిస్టు యూనియన్ నాయకులు స్నేహల్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి వినియోగదారుల సంఘం ఎన్నికల నోటిఫికేషన్ ప్రచురణ..



**వెలుగోడు డిసెంబర్ 11పల్లె వెలుగు** వెలుగోడు మండలంలోని మోత్కూరు నందు నీటి వినియోగదారుల సంఘం ఎన్నికల కొరకు నోటిఫికేషన్ ఎలక్షన్ ఆఫీసర్ ఏవో పవన్ కుమార్ ప్రచురణ చేశారు. వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గారి ఉత్తర్వుల మేరకు మండలంలోని అన్ని నీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికలు 14వ తారీఖున నిర్వహిస్తున్నామని, వాటికి సంబంధించి ఎన్నికల నోటిఫికేషన్ గ్రామ సచివాలయందు ఏర్పాటు చేశారని తెలిపారు. ఈనెల 14వ తారీఖున ఉదయం ఎనిమిది గంటలకు ఎంపీపీ స్కూల్ మోత్కూరు నందు నిర్వహించే నీటి వినియోగదారుల సంఘం ఎన్నికల్లో రైతులు వారి యొక్క గుర్తింపు కార్డుతో తమ ఓటును వినియోగించు కోవాలని కోరారు. నీటి వినియోగదారుల సంఘం ఎన్నికల్లో ఏకాభిప్రాయం ద్వారా ప్రాదేశిక నియోజకవర్గం సభ్యుడు ఎంపిక అయితే ప్రభుత్వం ఎప్పటికప్పుడు ప్రకటించే ప్రోత్సాహక మంజూరుతో ప్రాదేశిక నియోజకవర్గం ప్రోత్సాహ పడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు పవన్ కుమార్ కిషోర్ కుమార్ రెడ్డి నరసింహారెడ్డి, గ్రామ సచివాలయ సిబ్బంది పలువురు రైతులు పాల్గొన్నారు.నీటి వినియోగదారుల సంఘం ఎన్నికల నోటిఫికేషన్ ప్రచురణ.. ఏవో పవన్ కుమార్...

**వరి పంటకోత ప్రయోగాలలో ఎకరానికి 40 బస్తాలు దిగుబడి.....**



వెలుగోడు మండలం బోయరేవుల గ్రామంలో ఏవో పవన్ కుమార్ పర్యవేక్షణలో వరి పంటకోత ప్రయోగాలు నిర్వహించడమైనది. వారు మాట్లాడుతూ గొర్ల కులాయి అనే రైతు పొలంలో పంట కొత్త ప్రయోగాలు నిర్వహించగా 5 లి5 చదరపు మీటర్లు 19.37 కేజీలు రాగా ఎకరానికి 40 బస్తాల దిగుబడి అంచనా వేయడమైనది. ఈ ఖరీఫ్ 2024న వరిలో దిగుబడులు చాలా ఆశాజనంగా ఉన్నాయని, ఎకరాకి 38 నుండి 41 బస్తాల దిగుబడి వస్తుందని ఏవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో తోపాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది అరాతే, ఫ్యూచర్ జనరల్ ఇన్సూరెన్స్ ప్రతినిధి కలీల్ అహ్మద్ వీఆర్ఏ సుందరయ్య పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఎం.ఎస్.ఎం.ఈ. సర్వే ను పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో డిసెంబర్ 11 పల్లె వెలుగు** తిరుపతి నగరంలో జరుగుతున్న చిన్న, మధ్యతరగతి పరిశ్రమల ఆన్లైన్ నమోదు ప్రక్రియను నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పరిశీలించారు. బుధవారం మధ్యాహ్నం బాలాజి కాలని, టౌన్ క్లబ్ తదితర ప్రాంతాల్లో సచివాలయం కార్యదర్శులు నిర్వహిస్తున్న ఈ నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన "ఉద్యమ్" అనే పోర్టల్ ద్వారా చిన్న, మధ్య తరగతి పరిశ్రమల నిర్వాహకులు తమ వివరాలు నమోదు చేసుకోవాలని అన్నారు. ఉద్యమ్ పోర్టల్ నందు మీ వివరాలను నమోదు చేసుకోవడం వలన వివిధ చిన్న, మధ్య తరగతి ప్రభుత్వ పథకాలు, రాయితీలు సులభంగా పొందవచ్చు అన్నారు. మీ యొక్క పరిశ్రమల నిర్వహణ సులభతరం అవుతుందని అన్నారు. తక్కువ వడ్డీ రేట్లకు రుణాలు సులభంగా పొందేందుకు వీలుంటుందని, ప్రభుత్వ టెండర్లకు అర్హత పొందవచ్చునని అన్నారు. అలాగే తక్కువ విద్యుత్ బిల్లులు, పన్నులు నమోదు అవుతాయని అన్నారు. ఈ ఉద్యమ్ నమోదు కొరకు మీ ఆధార్ కార్డు, యజమానులు, భాగస్వాములు, డైరెక్టర్లు, పని చేస్తున్నవారు, పాన్ కార్డ్, మీ పరిశ్రమ పేరు, మీ బ్యాంక్ ఖాతా నెంబరు తదితర వివరాలను



అందించాల్సి ఉంటుందని అన్నారు. ఈ సర్వే నిర్వహిస్తున్న తమ సచివాలయం కార్యదర్శులకు చిన్న, మధ్య తరగతి పరిశ్రమల యజమానులు సహకరించాలని అన్నారు. ఉద్యమ్ పోర్టల్ నమోదు ప్రక్రియ వలన కలిగే లాభాలను వారికి చెప్పి, ఆన్లైన్లో వారి వివరాలు నమోదు చేయాలని కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు. కమిషనర్ వెంట డి.ఈ. మధు బాబు, సచివాలయం కార్యదర్శులు సురేష్, లోకేష్, తదితరులు ఉన్నారు.

# రెవెన్యూ సదస్సులు ప్రజల కోసమా? లేక కూటమి నాయకుల మెప్పు కోసమా?

**ఆదోని ప్రతినిధి డిసెంబర్ 11 పల్లె వెలుగు** రెవెన్యూ సదస్సులు రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం ప్రజా సమస్యల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంది.. ఇందులో అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కారమే మార్గంగా ముందుకు సాగాల్సి ఉంది కానీ అందుకు విరుద్ధంగా ఆదోని నియోజకవర్గం లో ఆ సదస్సులు కాస్త రాజకీయ సదస్సులుగా మారాయని చెప్పడంలో ఏ మాత్రం సందే హం లేదు.. అధికారులే ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరిస్తారని ఎంతో ఆశతో ప్రజలు చూస్తున్నప్పటికీ కానీ అందుకు విరుద్ధంగా అధికారులు సదస్సులను కాస్త ఆదోనిలో కూటమి నాయకుల సదస్సుగా మార్చారని ప్రజల నుండి విమర్శలు వెళ్లుతున్నాయి.. స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే స్థానిక ప్రజా ప్రతినిధులు ఎవరైనా పాల్గొనవచ్చు కానీ ఎలాంటి అర్హతలు లేకపోయినా కేవలం అధికారం మాది మేము ఏం చేస్తే అదే కరెక్ట్ అన్న విధంగా కొంతమంది వ్యవహరిస్తున్నారు.. చాలా సభలో ప్రజలే ఇంతకు వీరు ఎవరు వీళ్ళు పేర్లు కూడా మాకు తెలియదు వీళ్ల మాకు సమస్యలు పరిష్కరిస్తారా అన్న సందరాలు లేకపోలేదు.. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రెవెన్యూ సదస్సులను ప్రజా సమస్యలుగా తీర్చిదిద్దేందుకు పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉందని వివిధ ప్రజా సంఘ నాయకులు, ప్రజలు కోరుకుంటున్నారు.

# హనుమాన్ నగర్ లో టిడిపి సభ్యత్వ క్యాంపియన్.



**బేతంచెర్ల డిసెంబర్ 11పల్లె వెలుగు** బేతంచెర్ల పట్టణంలోని హనుమాన్ నగర్ లో టిడిపి సభ్యత్వ క్యాంపియన్ కార్యక్రమం యూనిట్ ఇంచార్జీలు టైలర్ రాముడు మరియు వార్డు కౌన్సిలర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో బుధవారం నాడు చేపట్టడం జరిగింది. ఈ టిడిపి సభ్యత్వ క్యాంపియన్ కు హాజరైన ఎస్ టి సెల్ రాష్ట్ర కార్యదర్శి రవీంద్ర నాయక్ మాట్లాడుతూ ప్రజలకు కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందిస్తుందన్నారు. టిడిపి సభ్యత్వం తీసుకున్న సభ్యుడుకి దురద ృష్ట వశాత్తు ప్రమాదం సంభవిస్తే 5 లక్షల రూపాయలు అందించే,ప్రమాద భీమా పథకం టిడిపి సభ్యత్వం ద్వారా అందివ్వడం జరుగుతుందని రవీంద్ర నాయక్ తెలిపారు. హనుమాన్ నగర్ కాలనీలో అధిక సంఖ్యలో ప్రజలు టిడిపి సభ్యత్వం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో సుంకన్న, అశోక్, బాల రాజు తదితరులు పాల్గొన్నారు

# రీడా పరికరాల మరమ్మత్తులు చేపట్టండి

**నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు**



**కర్నూలు పల్లె వెలుగు.**నగరంలోని వివిధ కాలనీల్లో పార్కులు, క్రీడా మైదానాల్లో ధ్వంసమైన, విరిగిన ఆటపరికరాలకు మరమ్మత్తులు చేపట్టాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు అధికారులను ఆదేశించారు. బుధవారం సంకల్‌బాగ్ పార్కును కమిషనర్ అధికారులతో కలిసి పరిశీలించారు. అదేవిధంగా పక్కనున్న కెరీర్ గైడ్ భవనాన్ని పరిశీలించారు. అందులో అవసరమైన ఆధునికీకరణ పనులకు ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. అనంతరం 125, 126వ సచివాలయాలను తనిఖీ చేశారు. సచివాలయాల వద్ద పరిశుభ్రమైన వాతావరణం నెలకొల్పాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈ సత్యనారాయణ, డిఈఈలు క్రిష?లత, గంగాధర్, ఏఈ వైష?వి, శానిటేషన్ ఇంస్పెక్టర్ మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.



# పనులు కల్పించాలి

**కొత్తపల్లి: డిసెంబర్ 11 పల్లె వెలుగు** మండలంలోని అన్ని గ్రామాలలో జాబుకార్డు కలిగిన ప్రతి ఒక్కరికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించాలని ఈసీ శ్రీనివాసులు సూచించారు. బుధవారం స్థానిక కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరాలకు సరిపడ కొత్త పనులను గుర్తించాలన్నారు. గుర్తించిన పనులకు ఎస్టిమేషన్ వేయాలని సూచించారు. మండలంలోని 12 గ్రామపంచాయతీలలో జాబుకార్డు కలిగిన ప్రతి కుటుంబానికి అడిగిన వెంటనే పనులు కల్పించేందుకు ఫీల్డ్ అసిస్టెంట్లు క ృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఐటీడీఏ సిబ్బంది, ఎన్ఆర్ఆజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి-ఎన్ యు జె తీర్మానం.

**నంద్యాల జిల్లా బ్యూరో :-విజయవాడ:- డిసెంబర్ 11 పల్లె వెలుగు** నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఎన్ యు జె జాతీయ కార్యవర్గ సమావేశాలు బుధవారం విజయవాడ సమీపంలోని తాడేపల్లిలో గల విజయవాడ క్లబ్ లో ఘనంగా జరిగాయి.ఎన్ యు జె జాతీయ అధ్యక్షులు రాస్ బిహారీ అద్యక్షతన జరిగిన సమావేశంలో 20 రాష్ట్రాల నుంచి 100 మంది ప్రతినిధులు హాజరయ్యారు. వీరితో పాటు ఆంధ్రప్రదేశ్లోని అనుబంధ జర్నలిస్టు సంస్థ జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) రాష్ట్ర నాయకులు, జిల్లా ప్రధాన బాధ్యులతో పాటు సుమారు రెండు వందల మంది సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదించారు . అక్రిడిటే షన్లు,ఇండ్ల స్థలాలు,రైల్వే పాసులు,ఆరోగ్య భీమా, సీనియర్ జర్నలిస్ట్ లకు పెన్షన్ తదితర అంశాలపై చర్చించి తీర్మానాన్ని ఆమోదించారు. తెలుగు రాష్ట్రాల్లో జర్నలిస్టు లపై దాడులు,అక్రమ కేసులపై సమావేశంలో చర్చించి, ప్రభుత్వం జర్నలిస్టు లకు రక్షణ కల్పించాలని కోరారు. సమావేశంలో జాతీయ కార్యదర్శి ప్రదీప్ తివారీ, కోశాధికారి అరవింద్ సింగ్, ఉపాధ్యక్షులు శివకుమార్, రాష్ట్ర జాప్ అధ్యక్షుడు పున్నం రాజు, ట్రస్ట్ ఛైర్మన్ సుభాష్ బాబు,కార్యదర్శి యుగంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







ఉమ్మడి కర్నూలు జిల్లా నుండి గౌరవ అధ్యక్షులు అబ్దుల్ సత్తార్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు తుగ్గలి శ్రీనివాస్ గౌడ్, నంద్యాల జిల్లా కన్వీనర్ దేవేందర్ రెడ్డి, జాప్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డిపి జమాల్ బాషా తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా నాయకులు ఎన్. యు జే జాతీయ అధ్యక్షుడు రాస్ బిహారీ తో పాటు జాప్ రాష్ట్ర అధ్యక్షుడు పున్నమరాజును ఘనంగా సన్మానించారు. తదితర అంశాలపై చర్చించి, తీర్మానాన్ని ఆమోదించారు. తెలుగు రాష్ట్రాల్లో జర్నలిస్టు లపై దాడులు,అక్రమ కేసులపై సమావేశంలో చర్చించి, ప్రభుత్వం జర్నలిస్టు లకు రక్షణ కల్పించాలని కోరారు. సమావేశంలో జాతీయ కార్యదర్శి ప్రదీప్ తివారీ, కోశాధికారి అరవింద్ సింగ్, ఉపాధ్యక్షులు శివకుమార్, రాష్ట్ర జాప్ అధ్యక్షుడు పున్నం రాజు, ట్రస్ట్ ఛైర్మన్ సుభాష్ బాబు,కార్యదర్శి యుగంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లా నుండి గౌరవ అధ్యక్షులు అబ్దుల్ సత్తార్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు తుగ్గలి శ్రీనివాస్ గౌడ్, నంద్యాల జిల్లా కన్వీనర్ బి.దేవేందర్ రెడ్డి, జాప్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డిపి జమాల్ బాషా తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా నాయకులు ఎన్. యు . జే జాతీయ అధ్యక్షుడు రాస్ బిహారీ తో పాటు జాప్ రాష్ట్ర అధ్యక్షుడు పున్నమరాజును ఘనంగా సన్మానించారు.

# సుస్థిరా భివృద్ధిపై శిక్ష



**జూపాడుబంగ్లా డిసెంబర్ 11 పల్లె వెలుగు** సుస్థిరా భివృద్ధి లక్ష్యాలు అనే అంశంపై మండలం స్థాయి అధికారులకు గ్రామ వార్డు సచివాలయ సిబ్బందికి రెండు రోజుల శిక్షణ తరగతులు శుక్రవారం నుంచి ప్రారంభించినట్లు ఎంపీడీవో డి గోపిక ృష? తెలిపారు. 12 ,13 వ తేదీల్లో అధికారులు, సర్పంచులు, కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు , ఉదయం 9 నుంచి సాయంత్రం ఐదున్నర గంటల వరకు మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయంలో తరగతులు ఉంటాయని, అన్ని గ్రామ పంచాయతీ సర్పంచ్ లకు పంచాయతీ కార్యదర్శులకు సచివాలయ సిబ్బందికి ప్రణాళిక మేరకు అందరూ మండల స్థాయి శిక్షణా కార్యక్రమం నాకు హాజరు కావాలని తెలిపారు . తాసిల్దార్ ,ఏ ఈ పి ఆర్ ,ఏ ఈ ఆర్డబ్ల్యూఎస్, ఏపీవో, ఏపిఎం వెలుగు ,ఐసిడిఎస్ సూపర్వైజర్ ,పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్, హౌసింగ్ ఏఈ, విద్య శాఖ అధికారి తదితర శాఖల సిబ్బందికి ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శిక్షణకు హాజరయ్యే సభ్యులందరూ వారి ఆధార్ కార్డు కు లింకు కాబడిన మొబైల్ నెంబర్ మరియు వారి ఆధార్ కార్డు వారి వెంట తెచ్చుకోవలెను. సుస్థిరా భివృద్ధికి చెందిన తొమ్మిది అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

## 1 లక్ష వంద పదహార్లు శ్రీ మద్దిలేటీ స్వామి ఆలయ అభివృద్ధికి అందజేసిన బైసాని దంపతులు



**బేతంచెర్ల డిసెంబర్ 11 పల్లె వెలుగు** బేతంచెర్ల మండలం ఆర్ ఎస్ రంగాపురం గ్రామ పొలిమేరలో వెలసిన లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవం,ప్రముఖ వైష?వ క్షేత్రంశ్రీ మద్దిలేటీ లక్ష్మనరసింహ స్వామి క్షేత్ర అభివ ృద్ధికొరకు, బనగానపల్లె మండలం పసుపుల గ్రామ వాసులు,బైసాని అనంతకుమార్, బైసాని లక్ష్మీ ప్రియ అను దంపతులు ,శ్రీ స్వామిఅమావార్లను దర్శించుకొని ఆలయ అభివ ృద్ధికొరకు 1 లక్ష నూట పదహారు రూపాయలును,బుధవారం నాడు ఉపకమిషనర్ %d% దేవాలయ కార్య నిర్వాహణ అధికారి ఎం. రామాంజనేయులు కు అందజేశారు. అర్చక స్వాములు వారిని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది స్వామి వారి లడ్డు ప్రసాదాలు అందజేశారు.

# ఇంటి దొంగతనం కేసులలో ముగ్గురు వ్యక్తులు అరెస్ట్.

**రెండు తలాల బంగారు దండ, 15 తులాల జత వెండి పట్టీలు స్వాధీనం.**

**\npట్టుబడిన వ్యక్తులపై కేసు నమోదు.**

**\nసీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి.**

**నందికొట్కూరు డిసెంబర్ 11 పల్లె వెలుగు** నందికొట్కూర్ అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పాత ఇంటి తాళాలు పగలగొట్టి దొంగతనం చేస్తున్న నేరస్థులపై రాబడిన నమ్మకమైన సమాచారం మేరకు జిల్లా ఉన్నతాధికారుల ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ ఆదేశాల మేరకు బుధవారం సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఎస్సై చంద్రశేఖర్ మరియు పోలీస్ సిబ్బందితో కలిసి పట్టణ సమీపంలోనే ఊరు బయట సవరమ్మ గుడి దగ్గర పట్టుబడిన ముగ్గురు ముద్దాయిలు వారిలో పట్టణానికి షికారి కామ్నూర్ (25) షికారి నానా సింగ్ (31) షికారి అమర్ సింగ్ (36)లను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా పట్టుబడిన ముద్దాయిలతో కలిసి అర్బన్ పోలీస్ స్టేషన్ కార్యాలయం ఆవరణంలో సీఐ వై.ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పట్టుబడిన ముగ్గురు ముద్దాయిలపై నందికొట్కూరు మరియు కర్నూలు పట్టణ పోలీస్ స్టేషన్లో పాత దొంగతనం కేసులు కలవని పేర్కొన్నారు. ఇప్పటివరకు వీరు 14 దొంగతనం కేసులు పాల్పడి పట్టుబడినట్లు తెలిపారు. వీరిపై ప్రత్యేకంగా ఉంచి పట్టుకోవడం జరిగిందని వీరి వద్దనుండి రెండు తులాల బంగారు దండ, 15 తులాలు జత వెండి పట్టీలు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి కోర్టు లో హాజరు పరచగా రిమాండ్ పంపడమైందని ఆయన వెల్లడించారు. ఇంటి దొంగతనం కేసుల్లో దొంగలను పట్టుకోవడంలో, దొంగ సొత్తు స్వాధీనం చేసుకోవడంలో కృషి చేసిన స్టేషన్ సిబ్బంది ఎస్సై చంద్రశేఖర్, ఏఎస్ఐ రామచంద్ర, హెడ్ కానిస్టేబుల్ బి.వి రమణ, కానిస్టేబుల్స్ చెన్నయ్య, లక్ష్మీ కుమార్, అబ్దుల్ బార్, శ్యాంబాబు, శివ, క్యూఆర్టి సిబ్బంది మరియు హెూంగార్డ్స్ పరుశురాం, శ్యామ్, నాజీర్ లను ఆత్మకూరు డిఎస్పి అభినందించినట్లు తెలిపారు.



## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సిరివెళ్ల ప్రఖండలోని సిరివెళ్లలో బైక్ ర్యాలీ వైవి రామయ్య



**సిరివెళ్ల పల్లె వెలుగు** హైందవ శంఖారావాన్ని పూరించుకుంటూ జనవరి 5వ తారీఖున విజయవాడలో జరగబోయే హైందవ శంఖారావం సంబంధించి హిందూ బంధువులందరూ హాజరుకావాలని ఈ యొక్క బైక్ ర్యాలీ సిరివెళ్ల, రుద్రవరం, మహానంది హిందూ బంధువులతో కలిసి సిరివెళ్ల టౌన్ నందు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. విశ్వహిందూ పరిషత్ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ హిందువులమైన మనం మన దేవాలయాలను మనమే సంరక్షించుకోవాలని గవర్నమెంట్ వారి నుండి మనం పూర్తిగా స్వయం ప్రతిపత్తి పాలన గావించుకొనుటకు హిందువులందరం విజయవాడలో జరిగే హైందవ శంఖారావానికి జనవరి 5వ తారీఖు హిందూ బంధువులందరూ హాజరుకావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రకండ అధ్యక్షుడు సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షుడు పార్వతీశం, బజరంగదళ్ జిల్లా సంయోజక్ నాగిరెడ్డి, సహ సంయోజక్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, సహకార దర్శి నాగమల్లేశ్వర్ రెడ్డి, సిరివెళ్ల ప్రఖండ సంయోజక్ చంద్ర, సేవా ప్రముఖ మునీశ్వర్ రెడ్డి, వరప్రసాద్ ఆర్ఎస్ఎస్, ప్రతాప్ రెడ్డి ఆర్ఎస్ఎస్, డాక్టర్ రాము బిజెపి, ఎస్ఎస్ఎఫ్ రమణ, మహేష్, హిందూ బంధువులందరూ పాల్గొన్నారు.

# గీతాచార్యు బోధనలు పవిత్రమైనవి-ఎమ్మెల్యే



**పాములపాడు డిసెంబర్ 11 పల్లె వెలుగు** : పాములపాడు మండలం జూటూర్ గ్రామం సిరిడిసాయి నాగ ఆశ్రమం లో సద్గురు రమణనంద స్వామి ఆధ్వర్యంలో గీత యజ్ఞం ఘనంగా జరిపారు ఈకార్యక్రమంలో మహారాష్ట్ర లోని గురు సిదే స్వర స్వాములు ముఖ్యఅతిథిగా పాల్గొని అనుగ్రహ సంభాషణ చేసారు కృష?ం వందే జగత్ గురు వని ప్రజలు గీతాచార్యుని బోధలు గ్రహించాలని మంచి కర్మ చెయ్యాలని ఫలమ్ ఆశించకుండా పనిచెయ్యాలని తల్లి తండ్రు లను గౌరవించాలని గురువులను పూజించాలని చాలని పెద్దలమా ట వినాలని ఇటువంటి కార్యక్రమాలలో చేతనైనా సహాయం చెయ్యాలని చెప్పారు రమణందా స్వామి మాట్లాడుతూ లోకాకళ్యాణం కోసం ఈ ఆశ్రమం పనిచేస్తుందన్నారు ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు చల్ల దామోదరరెడ్డి మాట్లాడుతూ ఇటువంటి యజ్ఞలలో పాల్గొన్నవారు

పూర్వజన్మ సుకృతం చేసుకున్నారని అనంతరం భగవత్ గీత పుస్తకాలను దామోదరరెడ్డి గురు సిద్ స్వర స్వామి చేత భగవత్ గీత పుస్తకాలుపంచారు ఈ కార్యక్రమానికి నందికొట్కూరు మ్మెల్యే గిత్తా జయసుర్యగ పాల్గొని స్వామి ఆశీర్వా ధం తీసుకొన్నారు ఇటువంటి దేవాలయాలకు పూజరులకు 12వేల రూపాయలు ఇచ్చే విధంగా చేస్తామని ఎల్లవేళలా మీకు అండగా ఉంటామనిఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో మాంద్రా సురేంద్రనాథ్రెడ్డి తూడిచర్ల వెంకటేశ్వర్లు బీసీ రాష్ట్ర డైరెక్టర్ మండ్రాసురేంద్రనాథ్రెడ్డి పలుచా ని మహేశ్వరరెడ్డి కాత రమేశ్వరరెడ్డి కూడా పాల్గొన్నారు మిట్టకంధా ల హీరాలల్ వారి బృందం సుమారు 10మంది చాలా చక్కగా యజ్ఞం జరుగడానికి సహకరించారు చుట్టూ ప్రక్కల గ్రామాల భక్తులు పాల్గొన్నారు మహిళభక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు అనంతరం అన్నప్రాసాదవితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు



## పామాయిల్ సాగుతో రైతుల ఆర్థికాభివృద్ధి

**కొత్తపల్లి : డిసెంబర్ 11 పల్లె వెలుగు** పామాయిల్ చెట్ల సాగుతో రైతుల ఆర్థికాభివృద్ధి మెరుగుపడుతుందని ఎంపీడీఓ మేరి సూచించారు. బుధవారం మండల పరిధిలోని కొక్కెరంచ గ్రామ పంచాయతీలోని మజారా గ్రామం రైతులు సాగుచేసుకున్న పామాయిల్ సాగుపంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ఏరైతు అయిన పామాయిల్ సాగుకు ముందుకు వచ్చేవారు ఉంటే ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు కొక్కెరంచలో ముగ్గురు. ఎదురుపాడు గ్రామాలలో ఐదుమంది రైతులు పామాయిల్ సాగు చేసుకుంటున్నారన్నారు. ఈ గ్రామాలలో 20 ఎకరాలలో సాగుచేసుకుం టున్నారన్నారు. వీటి సాగుద్వారా రైతులు ఆర్థికంగా ఎదుగుతారన్నారు. హార్టీకల్చర్ శాఖద్వారా ప్రభుత్వ సబ్సీడీ, ఎన్ఆర్ఆజీఎస్ ద్వారా ఫిట్టింగ్, ప్లాంటింగ్, మెయింటెనెన్స్ ఖర్చులు ఇవ్వడం జరుగుతుందన్నారు. సాగుచేసుకోవాలనుకున్న రైతులు ముందుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో ఈసీ శ్రీనివాసులు, టెక్నికల్ అసిస్టెంట్ ప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎంఎస్ఎంఈ సర్వే పూర్తిచేయండి



**కొత్తపల్లి: డిసెంబర్ 11 పల్లె వెలుగు** త్వరగా ఎంఎస్ఎంఈ సర్వే పూర్తిచేయాలని ఎంపీడీఓ మేరె సూచించారు. బుధవారం మండలంలోని కొక్కెరంచ గ్రామంలో జరుగుతున్న సర్వేను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 289 మంది చీరలు, మందుల షాపులు, కూల్డ్రింక్స్, కిరాణం, తదితర వ్యాపార చేసుకొనే వాళ్లు ఉన్నారను. వారి పూర్తి విరవరాలను ఎంఎస్ఎంఈ సర్వేద్వారా ఆన్లైన్లో పొందుపరుస్తున్నామన్నారు. ఈ సర్వే సచివాలయ సిబ్బంది ఇప్పటివరకు 210 మంది వ్యాపారస్తుల వివరాలు పూర్తి చేశామన్నారు. మిగిలిన వాటిని త్వరగా పూర్తి చేయాలని సూచించారు.

# అన్నదాతకు అండగా వైయస్ఆర్ సిపి నిలిస్తుంది...

### మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీ సా, వైఎస్సార్సీపీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు డా. శశికళ రెడ్డి

**నంద్యాల జిల్లా బ్యూరో :-డిసెంబర్ 12 పల్లె వెలుగు** అన్నదాతకు అండగా వైయస్ఆర్ సిపి నిలిస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీ సా, వైఎస్సార్సీపీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు డా. శశికళ రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు పేర్కొన్నారు. వైయస్ఆర్ కాంగ్రెస్ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు నంద్యాల వైఎస్సార్ కార్యాలయంలో 'అన్నదాతకు అండగా వైయస్ఆర్ సిపి' పేరుతో రూపొందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీ సా, వైఎస్సార్సీపీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు డా. శశికళ రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు మాట్లాడుతూ... అన్నదాతకు అండగా వైయస్ఆర్ సిపి నిలిస్తుందని, ప్రభుత్వం గిట్టుబాటు ధరకు రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలని కోరుతూ ఈ నెల 13వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. నేడు రాష్ట్రంలో ధాన్యం కొనేవారు లేక రైతుల పరిస్థితి ధైన్యంగా మారిందని విమర్శించారు. రైతులు దళారీల గుప్పిట్లో విలవిల లాడుతున్నారని, రైతులను ఆదుకోవాలని ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేందుకు వైయస్ఆర్ సిపి కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈనెల 13న అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టర్ లకు వినతిపత్రాలు అందజేయనునట్లు తెలిపారు. దిగుబడి తగ్గి నష్టపోయిన రైతుల గోడు పట్టించుకోలేదని ఆరోపించారు. దిగుబడి తగ్గి నష్టపోయిన రైతులు మరోవైపు గిట్టుబాటు రేటు దక్కక మరింత నష్టం పోతున్నారన్నారు. ప్రక ృతి వైఫరీత్యాలతో తక్కువ రేటుకే ధాన్యం అమ్మకాలు చేయాల్సిన పరిస్థితుల్లో రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం గాలికి వదిలేసిందని విమర్శించారు.

– రైతులను గాలికి వదిలేసిన ప్రభుత్వం

ఈ రాష్ట్రంలోని రైతులకు అండగా నిలిచేందుకు, ధాన్యం కొనుగోళ్ళలో ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి, రైతులకు న్యాయం చేసేందుకు ఈ నెల 13న రాష్ట్ర వ్యాప్త కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నామని తెలిపారు. ఈ రోజు రాష్ట్రంలో రైతుల పరిస్థితి అతి దారుణంగా ఉందన్నారు. ఈ ఏడాది అకాల వర్షాలు, వాయగుండాల వల్ల రైతుల పంట దిగుబడి ఇరవై నుంచి ముప్పై బస్తాలకే పరిమితం అయ్యింది. చివరికి ఆ ధాన్యంకు కూడా గిట్టుబాటు ధర కల్పించలేని దుర్మార్గమైన పరిస్థితిని ఈ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని విమర్శించారు.

– తక్కువ రేటుకే రైతులు ధాన్యం అమ్ముకుంటున్నారు

75 కేజీలకు రూ.1725 రూపాయల ధర ఎక్కడా ఇవ్వడం లేదు. తేమ శాతం ఉందని రూ.1300 కొనుగోలు చేస్తున్నారు. ధాన్యం నిల్వ చేసుకునే



పరిస్థితి లేదు, రోడ్ల మీద పోసుకుంటున్నారు. మళ్ళీ వాయుగుండం అనే వార్తలతో రైతులు భయంతో ఎంతో కొంతకు ధాన్యం అమ్ముకుంటున్నారన్నారు.

– వైఎస్సార్సీపీ హయాంలో రైతులు పంటలను మద్దతు ధర కన్నా ఎక్కువకే అమ్ముకున్నారు

వైయస్ఆర్ కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు మద్దతు ధర కన్నా ఎక్కువకే రైతులు ధాన్యం అమ్ముకున్నారు. ఈ కూటమి ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వం మని, . కనీసం పదిశాతం కూడా ధాన్యం కొనుగోళ్ళు చేయడం లేదన్నారు. దీనికి నిరసనగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయ వద్దకు వెళ్ళి వినతిపత్రాలు సమర్పించబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వై ఎస్సార్సీపీ నాయకులు, వై ఎస్సార్సీపీ కౌన్సిలర్లు దేశం సుధాకర్రెడ్డి, సాధిక్ బాషా, కలాం, చంద్రశేఖర్రెడ్డి, మేస చంద్రశేఖర్, ఆరిఫ్ నాయక్, సాయిరాంరెడ్డి, దాల్మిల్ అమీర్, రామచంద్రుడు, జాకీర్ హుస్సేన్, లక్ష్మీనారాయణ, కిరణ్ కుమార్, బసవేశ్వరరెడ్మి, భాస్కర్ రెడ్డి, దండె సుధాకర్, సోమశేఖర్రెడ్డి, కాసిం, షేక్ రహంతుల్లా, దేవనగర్ బాష, ఎర్రన్న, కాల్వనాగరాజు, పాల్గొన్నారు.

## అమృత్ రాగి ముద్ద పాయింట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య.



**నందికొట్కూరు డిసెంబర్ 11 పల్లె వెలుగు** నందికొట్కూరు పట్టణంలో విజయ వాణి స్కూల్ లైన్, సాయిరాం కాలేజ్ ఎదురుగా జనసేన పార్టీ నాయకులు మధు నూతనంగా అమ ృత్ రాగి ముద్ద పాయింట్ ను బుధవారం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. జనసేన పార్టీ నాయకులు మధు ఆహ్వానం మేరకు అమ ృత్ రాగి ముద్ద పాయింట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య హాజరయ్యారు. ఈ సందర్భంగా జనసేనపార్టీ మరియు టిడిపి నాయకులు బాణసంచా పేల్చి ఎమ్మెల్యే కు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే గిత్త జయసూర్య అమ ృత రాగి ముద్ద పాయింట్ ను రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మరియు నిర్వాహకులు మధు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, టిడిపి నాయకులు మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, పలు చాని మహేశ్వర్ రెడ్డి, జనసేన నాయకులు శ్రీరామ్ థియేటర్ ఓనర్ రామ్ రెడ్డి లకు శాలువా కప్పి పూలమాలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నిమ్మకాయల మోహన్, కళాకర్,సన్నీ,పగడం సోమశేఖర్,తెలుగు యువత నాయకులు ప్రవీణ్ కుమార్, కాటే పోగు నాగ సురేష్, ప్రవీణ్ రగడ, చిన్న వంశీ, అడివప్ప, ప్రేమ్ లాల్ , ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రేమ రాజు మాదిగ,బ్యాండ్ వెంకటేశ్వర్లు, మరియు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సామాజిక మాధ్యమాలో మహిళలను వేదిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవు

### ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అడిగిన ప్రశ్నకు కేంద్రం జవాబు

**నంద్యాల జిల్లా బ్యూరో:- డిసెంబర్ 12 పల్లె వెలుగు** సామాజిక మాధ్యమాల ద్వారా మహిళలు, పిల్లలపై వేధింపులకు పాల్పడేవారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని లోక్ సభలో బుధవారం నంద్యాల ఎంపీ, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి సవివరంగా అడిగిన ప్రశ్నకు కేంద్ర సమాచార ప్రసారాల మంత్రిత్వ శాఖ జవాబు ఇచ్చింది.

సామాజిక మాధ్యమాలలో మహిళలు, చిన్నారులను వేదిస్తున్నారని, వారి గౌరవ ప్రతిష్టలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అడిగింది.

దీంతో కేంద్ర సమాచార ప్రసారాల మంత్రిత్వశాఖ ఎంపీ శబరి అడిగిన ప్రశ్నకు లోక్ సభలో జవాబు ఇచ్చింది.

సామాజిక మాధ్యమాలలో మహిళలు, పిల్లలను వేదిస్తూ, అప్రతిష్టపాలు చేసేవారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవచ్చని కేంద్రం స్పష్టం చేసింది.

సామాజిక మాధ్యమాలను దుర్వినియోగం చేస్తూ, ఇతరులను దూషించడం సహా సైబర్ నేరాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం రాష్ట్రాలు చర్యలు తీసుకోవచ్చని కేంద్రం స్పష్టం చేసింది.

భారత న్యాయ సవిత 2023 చట్టం ప్రకారం సోషల్ మీడియా సైకోలపై చర్యలు తీసుకునే అధికారం రాష్ట్రాలకు ఉందని కేంద్రం స్పష్టం చేసింది.

మహిళలు, పిల్లలు, వ్యక్తిగత డేటా, వ్యక్తిగత స్వేఛను, హక్కులను కాపాడేందుకు డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటక్షన్ యాక్ట్ 2023 అమలులో ఉందని ఎంపీ బైరెడ్డి శబరి అడిగిన ప్రశ్నకు కేంద్రప్రభుత్వం స్పష్టం చేసింది.



## ఛావోలు సుంకన్న మృత దేహానికి నివాళులు అర్పించిన బైరెడ్డి రాజశేఖరరెడ్డి.



**నంద్యాల జిల్లా :-పగిడాల మండలం :-డిసెంబర్ 12 పల్లె వెలుగు (ప్రతినిధి)** పగిడ్యాల మండలం ముచ్చుమర్రి గ్రామానికి చెందిన చావోలు సుంకన్న అనారోగ్యంతో మ ృతి చెందారు. బుధవారం ముచ్చుమర్రిలోని సుంకన్న కుటుంబాన్ని పరమార్శించి, మ ృతుడు కుటుంబానికి సానుభూతి తెలిపారు

## బాల అకాడమీ పాఠశాలలో జరిగిన యూనిసెఫ్ డే



**నంద్యాల ప్రతినిధి :-డిసెంబర్ 12 పల్లె వెలుగు** నంద్యాల జిల్లాలోని పార్క్ రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాలలో డిసెంబర్ 11వ తేదీన అనగా బుధవారం యునైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ చిల్డ్రన్స్ ఎమర్జెన్సీ ఫండ్ (యు ఎన్ ఐ సి ఈ ఎఫ్ )డేను జరుపుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ ఎం.జి. వి. రవీంద్రనాథ్ సార్ మరియు ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీలత మేడం మాట్లాడుతూ రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత పిల్లలను ఆదుకోవడానికి మొదట్లో ఒక రిలీఫ్ ఫండ్ గా స్థాపించబడింది 1953లో యూనిసెఫ్ శాశ్వత సంస్థగా మారింది దీని ప్రాథమిక లక్ష్యం మానవతావాదాన్ని అందించడం ప్రపంచవ్యాప్తంగా ఉన్న పిల్లలకు సహాయం అందించడం ప్రపంచవ్యాప్తంగా ఉన్న పిల్లలకు సహాయం అందించడం పిల్లలు ఎదుర్కొంటున్న సవాళ్లను గురించి అవగాహన పెంచడం మంచి భవిష్యత్తుకు మార్గాలను తెలియజేయడము అని తెలియజేశారు. ఈ కార్యక్రమం అనంతరం హిందీ ప్రచార సభ వారు నిర్వహించిన పరీక్షల ప్రశంసా పత్రాలను పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ సార్ ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీలత మేడం చేతుల మీదుగా అందించడం జరిగినది.

# వైసిపి పార్టీ ఆధ్వర్యంలో 13' న అన్నదాతలకు అండగా చలో నంద్యాల.

### కరపత్రాలు విడుదల చేసిన వైసీపీ నాయకులు

**నందికొట్కూర్ డిసెంబర్ 11 పల్లె వెలుగు** వైఎస్ఆర్సీపీ పార్టీ అధ్యక్షులు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు రైతులకు అండగా వైసీపీ పార్టీ ఉంటుందని రాష్ట్ర నాయకుడు బైరెడ్డిసిద్ధార్థరెడ్డి నియోజకవర్గ సమన్వయకర్త డా"సుధీర్ దారా ఆదేశాల మేరకు అన్నదాతలకు అండగా వైఎస్ఆర్సీపీ పార్టీ 13న ఛలో నంద్యాల కార్యక్రమంలో భాగంగా బుధవారం వైసీపీ పట్టణ అధ్యక్షులు మన్సూర్, మాజీ జెడ్పిటిసి సభ్యులు పుల్యాల నాగిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో చలో నంద్యాల గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 13వ తేదీన రైతులకు అండగా ఛలో నంద్యాలకు వెళ్లి,రైతుల పట్ల దగా చేస్తున్న కూటమి సర్కార్ నిర్లక్ష్య వైఖరిపై కలెక్టరేట్ వరకు ర్యాలీ,వినతిపత్రం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.రైతుల మద్దతుగా చేయబోయే వైసీపీ పోరాటములో వైసిపి నాయకులు కార్యకర్తలు రైతన్నల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు పిలుపునిచ్చారు .వైసిపి టౌన్ ముస్లిం మైనారిటీ ఉమ్మడి జిల్లా రీజినల్ కో ఆరినేటర్ అబూబక్కర్,తిరుమలేష్ రెడ్డి,బన్నూరు నాగిరెడ్డి,ఉపేంద్ర రెడ్డి,శ్రీకాంత్,చింతా విజ్జి,నాగశేనారెడ్డి వైసిపి



# పన్నెండేళ్లకు మోక్షం

కాశిరెడ్డి కాలనీ నుంచి రోడ్డుకు ఇరువైపులా హైవే నిర్మాణానికి తోలిన కంకరు

తొలిసారి ఎమ్మెల్యే హోదాలో కనిగిరికి బైపాసను మంజూరు చేయించిన ఉగ్ర

ఆ తర్వాత అర్ధంతరంగా ఆగిన పనులు

ఇద్దరు శాసనసభ్యులు మారినా కదలని నిర్మాణం

తాజాగా ఉగ్ర చొరవతో సమస్యలన్నింటికీ పరిష్కారంవేగవంతంగా సాగుతున్న పనులు

అనతి కాలంలోనే ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం

**కనిగిరి,** చిత్తశుద్ధి ఉండాలి.. దానికి అనుకూల వాతావరణం జత కలిస్తే ఎలాంటి పనైనా, సమస్య అయినా పరిష్కరించుకోవచ్చు. ఏళ్ల తరబడి మూలనపడిన అభివ ృద్ధి పనులు సైతం పట్టాలెక్కించవచ్చు. అందుకు నిదర్శనమే కనిగిరి బైపాస్ నిర్మాణం. వివరాల్లోకెళ్తే... కనిగిరి నగర పంచాయతీలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కార మార్గమైన బైపాస్ హైవే అసంపూర్తిగా ఆగిపోయి 12 ఏళ్లు గడిచింది. ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి 2010లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు మంజూరు చేయించిన బైపాస్ రోడ్డు.. ఆ తర్వాత పనులు అర్ధంతరంగా ఆగిపోయాయి. హైవే కింద భూములు కోల్పోతున్న రైతులు నష్టపరిహారం కోసం ఎన్నో అభ్యర్థనలు, ఆ తర్వాత సమావేశాలు జరిగినప్పటికీ పరిష్కారం కాలేదు. ఈ క్రమంలో ఇద్దరు ఎమ్మెల్యేలు మారినా ఎలాంటి ప్రయోజనం కలగలేదు. బైపాస్ పూర్తికాకపోవడంతో కనిగిరిలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ జటిలంగా మారింది.

2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వ ఎమ్మెల్యేగా రెండోసారి డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి గెలిచారు. వెనువెంటనే అసంపూర్తిగా ఆగిపోయిన బైపాస్ రోడ్డు నిర్మాణంతోపాటు భూ నిర్వాసితులకు నష్టపరిహారం మంజూరు చేయించగలిగారు. అంతేకాకుండా కాంట్రాక్టర్తో చర్చలు జరిపి పనులు వేగవంతంగా పూర్తిచేస్తే ప్రభుత్వం నుంచి నిధులను కూడా వెంటనే ఇప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో



కాంట్రాక్టర్కు నమ్మకం పెరిగి వేగవంతంగా పనులు ప్రారంభించారు. ఇటీవల కురిసిన వర్షాలకు కనిగిరి పెద్దచెరువులో వేసిన బెడ్డింగ్ పనులకు ఆటంకం ఏర్పడినప్పటికీ కాశిరెడ్డికాలనీ నుంచి రెండు వైపులా ఉన్న మార్జిన్లను విస్తరించి రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఈ మేరకు కాశిరెడ్డి కాలనీ నుంచి కంకరు తోలుతున్నారు. రోడ్డు ఆక్రమణలు, పిచ్చిచెట్లను కూడా తొలగించటంతో రోడ్డు విశాలంగా కనపడుతుందని వాహనదారులు, స్థానికులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు.

## మల్లెల రాజశేఖర్ ని కలిసి న మన్నే గౌతమ్ కుమార్

**పల్లె వెలుగు డిసెంబర్ :11** ఓర్వకల్లు మండలం, హుస్సేనాపురం గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్, నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్ ని వారి స్వగ ృహం నందు ఈ రోజు మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగుదేశం యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ కుమార్ రెడ్డి.



# రజకుల పై అక్రమ కేసులు పెడితే సహించేది లేదు



**ఏపి రజక ఎస్సీ సాధన చైతన్య సమితి వ్యవస్థాపకులు నందవరం శ్రీనివాసులు రజక, రాష్ట్ర ఉపాధ్యక్షులు సి.హెచ్ సురేష్ రజక.**

**జిల్లా పోలీసు ఉన్నతాధికారులు రజకులకు రక్షణ కల్పించాలని కోరుతూ రాష్ట్ర ఆర్థిక మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి పయ్యావుల కేశవ్ కు వినతి.**

**రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని, రజక రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని ప్రధాన డిమాండ్.**

నంద్యాల బ్యూరో. డిసెంబర్ 11 . పల్లె వెలుగు ):నంద్యాల జిల్లాలో రజకుల భూములపై కబ్జాలకు పాల్పడుతున్న అగ్రవరా?ల వారిని వదిలి పెట్టీ, తిరిగి రజకుల పై రజకుల పై పోలీసు అధికారులు అక్రమ కేసులు పెడితే సహించేది లేదని ఏపి రజక ఎస్సీ సాధన చైతన్య సమితి వ్యవస్థాపకులు నందవరం శ్రీనివాసులు రజక, రాష్ట్ర ఉపాధ్యక్షులు సి.హెచ్ సురేష్ రజక పేర్కొన్నారు. బుదవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ఏపి రజక ఎస్సీ సాధన చైతన్య సమితి ఆధ్వర్యంలో వ్యవస్థాపకులు నందవరం శ్రీనివాసులు రజక అధ్యక్షతన ఆర్థికశాఖ మంత్రి వర్యులు మరియు జిల్లా ఇన్చార్జి పయ్యావుల కేశవ్ కు వినతి పత్రాన్ని అందజేసి, రజకుల సమస్యలను విన్నవించడం జరిగింది. ఈ సందర్భంగా రజక ఎస్సీ సాధన చైతన్య సమితి రాష్ట్ర నాయకులు నందవరం శ్రీనివాసులు, సి.హెచ్ సురేష్ రజక మాట్లాడుతూ, గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో రజకుల పై టీడీపీ నాయకుల పేరుతో పాశవిక దాడులు జరిగాయని, ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, అగ్రవరా?లకు చెందిన నాయకులు రాష్ట్రంలో రజక సామాజిక వర్గానికి చెందిన వారి భూములకు కబ్జాలకు పాల్పడుతూ, వారి భూములకు, ఇళ్లకు దారులు లేకుండా ఆక్రమణలకు పాలడుతున్నారని, నంద్యాల జిల్లాలో అత్యంత దారుణంగా రజకుల పై దాడులకు పాల్పడుతున్నప్పటికీ, పోలీసు అధికారులు రజకుల పైనే అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ఇక పై రజకుల పై అక్రమ కేసులు పెడితే సహించేది లేదని తేల్చి చెప్పారు. రాష్ట్ర ఆర్థిక శాఖమంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి



పయ్యావుల కేశవ్ కు ఏపీ రజక ఎస్సీ సాధన చైతన్య సమితి ఆధ్వర్యంలో రజకుల దాడులు, భుకబ్జాలు, పోలీసు అక్రమ కేసులు పెట్టడం వంటి సమస్యల పై వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు. గత సాదారణ ఎన్నికల ప్రచారంలో టీడీపీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రజకులను ఎస్సీ జాబితాలో చేర్చేంతవరకు తెలుగు దేశం పార్టీ రజకులకు అండగా ఉంటుందని హామి ఇచ్చారని,అధికారంలోకి వచ్చాక రజకుల పై దాడులు, పోలీస్ అక్రమ కేసులు పెట్టడం, రజకుల భూములపై కబ్జాలకు పాల్పడుతున్నా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూన్నారని, ఆరోపించారు.కేవలం రజకుల ఓట్లను మాత్రమే ఉపయోగించుకుంటు న్నారని, అదికారంలోకి రాగానే రజకుల సంక్షేమం,అభివ ృద్ధి గురించి శాసనసభలో ఏ ఒక్క మంత్రి గాని,ఎమ్మెల్యే గాని మాట్లాడారా అని ప్రశ్నించారు. నిజంగా టీడీపీ నేతలకు చిత్త శుద్ధి ఉంటే,రజకుల రాజ్యాంగ హక్కుగా రజక ఎస్సీ జాబితాలో చేర్చేందుకు, రజక రక్షణ చట్టాన్ని అమలు చేసేందుకు అసెంబ్లీలో బిల్లు పెట్టాలని కోరారు.

## సంక్షేమ హాస్టల్లో మెనూ బడ్జెట్ విడుదల చేయండి



నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 11 . పల్లె వెలుగు :నంద్యాల జిల్లాలో స్థానిక భువన విజయం కళాశాల నందు రెవల్యూషనరీ స్టూడెంట్ యూనియన్ 3.వ నంద్యాల జిల్లా మహాసభలో ఘనంగా జరిగాయి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుమల్ల శ్రీధర్ మాట్లాడుతూ టెక్నాలజీ మనకు ఎంత ఉపయోగించాలో దాని అధిగమించి మనిషికి సెల్ ఫోన్లకు బానిస అయిపోయారని తెలియజేశారు. సంక్షేమ హాస్టల్లో మెనూ బకాయిలు ఇప్పటికే చాలా నెలలు గడిచిన బడ్జెట్ విడుదల చేయలేదు వార్డెన్స్ తమ సమస్యలు తెలుపుతూ చికెన్, గుడ్లు, పాలు, అరటి పండ్లు వీటన్నిటికీ మా జీతాల డబ్బులు కూడా సరిపోవడం లేదని అప్పు ఇచ్చే వారు కూడా కరువు అయ్యారని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా సంక్షేమ హాస్టల్లో బడ్జెట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో భువన విజయం ప్రిన్సిపాల్ సుబ్బయ్య ,జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్. జిల్లా సహాయ కార్యదర్శి కౌశిక్. నాయకులు పాల్గొన్నారు




# మీ సహాయ సహకారాలతో గ్రామ అభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి.

**గ్రామమంతా విద్యుత్ దీపాలతో కాంతివంతమైన వీధులు.**

**గ్రామ సర్పంచ్ దూదేకుల హుస్సేన్ బి దూదేకుల గుర్రప్ప.**

సిరివెళ్ల,డిసెంబర్11 పల్లె వెలుగు మీ సహాయ సహకారాలతో ఎల్లవేళలా గ్రామాభివ ృద్ధి కోసం క ృషి చేస్తామని గ్రామ సర్పంచ్ దూదేకుల హుస్సేన్ బీ, దూదేకుల గుర్రప్పలు తెలిపారు.మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో 11వ తేదీన బుధవారం విద్యుత్ దీపాలు రిపేరు చేయడంతో గ్రామమంతా విద్యుత్ దీపాలతో వీధులన్నీ విద్యుత్ కాంతులతో వెల్లి విరిచాయి.

గ్రామస్తులు సమస్యలను తెలిపిన వెంటనే స్పందించి సమస్యలను తీర్చడం వల్ల వీధులతో పాటు, గ్రామమంటా విద్యుత్ దీపాలతో కళకళలా డాయి.గ్రామంలో గిరి ,చంద్ర, అశోక్,పెద్దబాబు, కులాయ మ్మ, మదర్, గిరిపురం కుళాయి, పుల్లయ్య, సుబ్బరత్నం ఇండ్ల దగ్గర ఉన్నటువంటి వీధిలైట్లను రిపేరు చేయించడం జరిగిందనీ అన్నారు. విద్యుత్ బల్బులే కాకుండా సమస్యలను తెలి యజేస్తే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటా మన్నారు.ఈ కార్యక్ర మంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ. గ్రామ సర్పంచ్ దూదేకుల హుస్సేన్ బి గుర్రప్ప గ్రామ నాయకులు వంకదార సుబ్బ సత్యనారాయణ వారి పర్యవేక్షణలో వీధి దీపాలను మరమ్మతులు చేసే మన్నారు.



## డోన్ లో ఫ్యాక్టరీ లో మహిళా మృతి



పల్లె వెలుగు డిసెంబర్ :11 డోన్ పట్టణం లోని కోట్లవారి పల్లెలోని పౌడర్ ఫ్యాక్టరీ బంకర్ లో పడి మండలంలోని ధర్మవరం గ్రామానికి చెందిన ఆవుల లోకేశ్వరమ్మ 48 అనే మహిళ మృతి, మ ృతురాలికి భర్త మద్దయ్య, ఇద్దరు పిల్లలు ఉన్నారని, నియోజకవర్గం వ్యాప్తంగా పౌడర్ ఫ్యాక్టరీలలో లేబర్ లకు ఎటువంటి ఇన్సూరెన్స్ లను చేయించకుండా, ఇటువంటి సేఫ్టీ లను పాటించకుండా వారి ప్రాణాలతో చెలకాటాలాడుతున్న పౌడర్ ఫ్యాక్టరీ యాజమాన్యం.

డోన్ నియోజకవర్గ వ్యాప్తంగా ఫ్యాక్టరీలకు సరియైన అనుమతులు లేకుండా నడుపుతున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని అయితే ఇప్పటికైనా

సరైన సేఫ్టీ మరియు సరైన అనుమతులు లేని ఫ్యాక్టరీలను గుర్తించి వాటిపైన చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుకుంటున్నారు.

## 13న అన్నదాతలకు అండగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరసనబీ మాజీ ఎమ్మెల్యే గంగుల

**ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చని టిడిపి ప్రభుత్వం: మాజీ ఎమ్మెల్యే గంగుల**

ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 11, పల్లె వెలుగు ఈనెల 13 శుక్రవారం అన్నదాతలకు అండగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దగా చేస్తున్న కూటమి ప్రభుత్వం పై నిరసన కార్యక్రమం చేపట్టిందని, రైతులు అందరు చేరివచ్చి విజయవంతం చేయాలని ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజెంద్రా రెడ్డి పిలుపు నిచ్చారు. బుధవారం స్థానిక వైయస్సార్సీపి కార్యాలయంలో కూటమి ప్రభుత్వం పై నిరసన గళం పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులను దగాచేస్తున్న కూటమి ప్రభుత్వం పై నిరసన గళం జిల్లా కలెక్టర్ కార్యాలయం కు రైతులతో కలిసి ర్యాలీగా వెళ్లి, కలెక్టర్ కు వినతిపత్రం అందజేసే కార్యక్రమం జరుగు తుందన్నారు. ప్రతి రైతు ఈ ర్యాలీ కార్యక్రమం లో పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. గత మన ప్రభుత్వం లో రబీ, ఖరీఫ్ సీజన్లకు రైతులకు నేరుగా తమ ఖాతాలోనే డబ్బులు వేసేవాళ్ళ మ న్నారు. అలాగే రైతు పండించిన ప్రతి పంటను మద్దతుగా ధరకు కొన్నామన్నారు. నేడు కూటమి ప్రభుత్వం రైతులను ఏ విధంగా దగా చేస్తుందో చూస్తూనే వున్నామన్నారు. రైతు తమ పంటను దళారుల చేతిలో పెట్టి తీవ్రంగా నష్టపోతున్నా ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. అన్నదాత తమ పరిస్థితి ఎవరితో చెప్పుకోవాలో తెలియని పరిస్థితి లో వున్నారన్నారు. కూటమి ప్రభుత్వం రైతులను పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. కాబట్టి రైతును దగా చేస్తున్న కూటమి ప్రభుత్వం పై నిరసన గళం ను జయప్రదం చేయాలని ఆయన తెలిపారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఏ ఒక్కటి నెరవేర్చలేని ప్రభుత్వం టిడిపి ప్రభుత్వం అన్నారు.







ఈ ప్రభుత్వం కేవలం మాటల గారడి తప్ప చేతుల్లో శూన్యం. అన్నారు ఈ సమావేశం లో ఆళ్లగడ్డ ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి వైసీపీ కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, వైకాపా నాయకులు గంగుల రామిరెడ్డి పలసాని రాజారెడ్డి పలసాని మల్లికార్జున్ రెడ్డి శివనాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రణాళిక పై 2 రోజుల శిక్షణ కార్యక్రమం.

### ఎంపీడీవో మహబూబ్ ఖాన్




ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 11 పల్లె వెలుగు గ్రామ అభివ ృద్ధి ప్రణాళికలపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు ఎంపీడీవో మహబూబ్ ఖాన్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ 12,13, వ తేదీలలో మండల పరిషత్ సమావేశ భవనంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. 12 13 తేదీల్లో అహోబిలం బాచుపల్లి ,ఆర్ క ృషా?పురం మర్రేపల్లె ,మిట్టపల్లి, యాదవాడ ఓబులంపల్లి కోటకందుకూరు అలాగే 17,18 తేదీల్లో జంబులదిన్నె ,ఎస్ లింగం దిన్నె పాత కందుకూరు ,నల్లగట్ల పేరాయపల్లి, గోపులాపురం , గూబ బగుండం ,బత్తలూరు, చింతకొమ్మ దీన్నే ఈ శిక్షణ కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, సర్పంచులు, మండల స్థాయి అధికారులు హాజరు కావాలని ఎంపీడీవో తెలిపారు.

## అభివృద్ధి ప్రణాళిక పై 2 రోజుల శిక్షణ కార్యక్రమం.

### ఎంపీడీవో భాగ్యలక్ష్మి

ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబరు 11పల్లె వెలుగు గ్రామ అభివ ృద్ధి ప్రణాళికలపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ 12,13, వ తేదీలలో మండల పరిషత్ సమావేశ భవనంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, సర్పంచులు, మండల స్థాయి అధికారులు హాజరు కావాలని ఎంపీడీవో తెలిపారు.

# గీతా జయంతి భగవద్గీత పారాయణాలు

మహానంది డిసెంబర్ 11 పల్లె వెలుగు మనిషి జీవితంలో వచ్చే ఒడిదుడుకులను,కష్టసుఖాలు,జీవితంలో ఎలా ఉండాలనేది భగవద్గీత ద్వారా తెలుసుకోవచ్చని సమరసత సేవ ఫౌండేషన్ సబ్ డివిజన్ ధర్మ ప్రచారక్ శివప్రసాద్ పేర్కొన్నాను.గీతా జయంతి సందర్భంగా మహానంది మండలం బుక్కాపురం గ్రామంలోని చెన్నకేశవ స్వామి ఆలయంలో ఎస్ ఎస్ ఎఫ్ మండల మహిళా కన్వీనర్ చండీ దేవ్ ఆధ్వర్యంలో భగవద్గీత 18 అధ్యాయాలు పారాయణం చేశారు.ఆయన మాట్లాడుతూ కష్టసుఖాలను,జయపజయాలను ఎలా సమానంగా స్వీకరించాలనేది భగవద్గీత ద్వారా తెలుసుకోవచ్చు అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ ఎఫ్ మహిళా సమితి సభ్యులు పుష్పావతి,నాగవల్లి,నీరజ, గౌరీ తదితరులు పాల్గొన్నారు.



# విశాఖలో వ్యూహాత్మక పెట్టుబడులకు గూగుల్ ఒప్పందం

## సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ సమక్షంలో ఎంఓయు ఉమ్మడి ఎపిలో మాదిరిగా పెద్దఎత్తున ఐటి అభివృద్ధి: గూగుల్ ప్రకటన

**అమరావతి: చీఫ్ బ్యూరో డిసెంబర్ 11పల్లె వెలుగు** రాష్ట్రంలో పటిష్టమైన సాంకేతిక పర్యావరణ వ్యవస్థను ఏర్పాటుచేయడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా గూగుల్ గ్లోబల్ సంస్థ ఆంధ్రప్రదేశ్ లో వ్యూహాత్మక పెట్టుబడులు పెట్టేందుకు ఎపి ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం చేసుకుంది. ఈ మేరకు అమరావతిలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో గూగుల్, ఎపి ప్రభుత్వ ఉన్నతాధికారులు ఎంఓయుపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ద్వారా భారతదేశ ఐటి రంగంలో విప్లవాత్మక మార్పులు రానున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. ఎంఓయు సందరరేగా అమరావతి విచ్చేసిన గూగుల్ ప్రతినిధి బ ృందానికి గూగుల్ గ్లోబల్ నెట్‌వర్కింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్( జి జి ఎన్ ఐ ) ప్రెసిడెంట్ శ్రీ బికాష్ కోలే నాయకత్వం వహించగా, రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్, ఇండస్ట్రీస్ అండ్ ఇన్వెస్టిమెంట్స్ కార్యదర్శి యువరాజ్ ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ... రాష్ట్రంలో గూగుల్ ప్రతిపాదిత పెట్టుబడులను స్వాగతించారు. ఈ ఒప్పందం ద్వారా రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు పటిష్టమైన ఎకోసిస్టమ్ ఏర్పాటవుతుందని తెలిపారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... తన యుఎస్‌ఎ పర్యటనలో గూగుల్ ఉన్నతస్థాయి ప్రతినిధులతో జరిగిన చర్చలు ఫలవంతం కావడంపై ఆనందం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటయ్యాక పెట్టుబడిదారుల్లో నమ్మకం పెరిగిందని అన్నారు. కొత్తప్రభుత్వం ఏర్పాటైన కొద్దినెలలకే ఆర్సెలర్స్ మిట్టల్/నిప్పన్ స్టీల్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా గ్రూప్, భారత్ ఫోర్జ్ తో సహా పలు భారీపరిశ్రమలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయని తెలిపారు. గూగుల్ గ్లోబల్ నెట్‌వర్కింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్( జి జి ఎన్ ఐ) వైస్ ప్రెసిడెంట్ శ్రీ బికాష్ కోలే నేత ృత్వంలోని ప్రతినిధి బ



ృందం విశాఖపట్నం కోసం ప్రతిపాదించిన వ్యూహాత్మక పెట్టుబడుల ప్రణాళికలను ముఖ్యమంత్రికి వివరించింది. ఈనెల 5న గూగుల్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య వివిధ ఎఐ ఇనిషియేటివ్‌లలో సహకరించడానికి ఎంఓయూపై సంతకం చేశామని, మలివిడతగా తమ బ ృందం భారతదేశంలో గూగుల్ కార్యకలాపాలు, దాని భవిష్యత్తు ప్రణాళికలపై ఒప్పందానికి ఎపికి వచ్చినట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ తమకు కీలక భాగస్వామ్య రాష్ట్రమని బికాష్ కోలే అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నేత ృత్వంలో పెద్దఎత్తున ఐటి పెట్టుబడుల ఆకర్షించడం ద్వారా గణనీయమైన ఆర్థిక, సామాజికాభివ ృద్ధి సాధించారని, అదేవిధంగా ఇప్పుడు ఎపిలో ఐటి పరిశ్రమ అభివ ృద్ధి సాధించగలదన్న నమ్మకాన్ని వ్యక్తంచేశారు.

# ప్రహసనంగా మారుతున్న పార్లమెంట్

ఒక గుర్రానికీ, దుప్పికీ మధ్య ఘర్షణ జరుగుతుంది. దుప్పితో నెగ్గుకురాలేని గుర్రం వేటగాడి వద్దకు వెళ్లి సహాయం కోరుతుంది అందుకు సరేనన్న వేటగాడు నీ దవడల మధ్య ఇనుప కడ్డీ పెట్టి కళ్లెం బిగించేందుకు, నీ వీపుపై జీను వేసి నేనెక్కి నడిపించేందుకు అనుమతించు చాలు. నీ శత్రువును వెంటాడి వేటాడొచ్చు.. అని అంటాడు. ఈ షరతులకు గుర్రం అనుమతిస్తుంది. చివరకు దుప్పినైతే వేటగాడు వేటాడి చంపుతాడు కాని గుర్రాన్ని అలాగే అదుపులో ఉంచుకుంటాడు. దుప్పిమీద కోపంతో వేటగాడి సహాయం కోరితే జీవితాంతం వేటగాడి అదుపులో ఉండాల్సి వస్తోందని గుర్రం బాధపడుతుంది. కొన్ని వందల సంవత్సరాల క్రితం గ్రీసులో ఒక బానిస చెప్పిన పిట్టకథల్లో ఇదొకటి.


'ప్రజాస్వామ్యాలు ఎలా మరణిస్తాయి' (హౌ డెమాక్రసీస్ డై) అన్న పుస్తకంలో హార్వార్డ్ యూనివర్సిటీకి చెందిన రాజనీతి శాస్త్రజ్ఞులు స్టీవెన్ లెవిట్స్కీ, డేనియల్ జిబాల్ట్ ఈ పిట్టకథను ఉటంకిస్తూ ఎన్నికైన నేతలు తమ అధికారాన్ని పెంచుకునేందుకు ప్రజాస్వామ్యాన్ని ఎలా హరిస్తారో వివరించారు. అమెరికా ప్రజాస్వామ్యంపై డోనాల్డ్ ట్రంప్ ప్రభావాన్ని కూడా ఈ పుస్తకం వివరిస్తుంది. పరస్పర సహనం, గౌరవం అధికార ప్రతిపక్షాలు ఎలా కోల్పోతాయో ఈ రచయితలు వివరించారు. వెనిజులా, రష్యా వంటి లాటిన్ అమెరికా, యూరప్ దేశాల్లో పరిస్థితులను కూడా వారు తమ వాదనలను సమర్థించుకునేందుకు ఉదహరించారు.

%సూదీచీ% ఛానల్ ఫాలో అవ్వండి


భారతదేశంలో కూడా పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని అనిపించదు. గత పది రోజులుగా జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలను చూస్తుంటే అసలు ప్రజాస్వామ్య ప్రక్రియను కొనసాగించేందుకు ఎవరికైనా ఆసక్తి ఉన్నదా అనిపిస్తుంది. 18వ లోక్‌సభ ప్రారంభమైన సందరరేగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాట్లాడుతూ తన ప్రభుత్వం సభలోనూ, బయటా ఏకాభిప్రాయం సాధించేందుకు క ృషి చేస్తుందని, కాని ప్రతిపక్షం కూడా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుందని ప్రజలు ఆశిస్తారని, సభలో హంగామా స ృష్టించడం వారికి నచ్చదని చెప్పారు. నవంబర్ 25న శీతాకాల సమావేశాలు ప్రారంభమైన సందరరేగా మోదీ దాదాపు ఇదే వ్యాఖ్యలు చేశారు. ప్రజలు తిరస్కరించిన గుప్పెడు మంది తమ స్వార్థపర రాజకీయ ప్రయోజనాలకోసం పార్లమెంట్‌ను భగ్నం చేయాలని చూస్తున్నారని కొత్త ఆలోచనలతో, ఉత్సాహంతో వచ్చిన కొత్త ఎంపీలకు మాట్లాడే అవకాశం లభించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

మోదీ వ్యాఖ్యలు ఎలా ఉన్నప్పటికీ పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు, శీతాకాల సమావేశాలు రెండూ పెద్దగా జరగలేదు. బీజేపీని 240 సీట్లకు కుదించామన్న ఉత్సాహంతో ఉన్న కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు తొలి సమావేశాల్లో కలిసికట్టుగా సభలో తమదే పై చేయి అన్నట్లుగా వ్యవహరించాయి. కాని బడ్జెట్ సమావేశాలకూ శీతాకాల సమావేశాలకూ మధ్య జరిగిన హరియాణా, మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ ఘన విజయాలు సాధించడంతో ప్రతిపక్షాల నైతిక స్థైర్యం దెబ్బతిన్నది. కాని సరిగ్గా శీతాకాల సమావేశాలకు ఒకటి రెండు రోజుల ముందు అదానీ రాష్ట్ర ప్రభుత్వాలకు ముడుపులు చెల్లించారని అమెరికన్ ప్రాసిక్యూటర్లు ఆరోపించడం ప్రతిపక్షాలకు, ముఖ్యంగా కాంగ్రెస్‌కు ఉత్సాహాన్ని రేకెత్తించింది. దీనితో అదానీ వ్యవహారంపై జేపీసీ వేయాలని వారు డిమాండ్ చేస్తూ ఉభయ సభలను స్తంభింపచేయడం మొదలు పెట్టారు. రాజ్యాంగ దినోత్సవం, ఒకటి రెండు బిల్లులపై చర్చలు జరిగినప్పటికీ గత 15 రోజులుగా పార్లమెంట్‌లో పెద్దగా కార్యకలాపాలు జరగలేదు.











అసలు పార్లమెంట్‌లో జరుగుతున్నది ప్రజలు గమనిస్తున్నారా? ఎంతమందికి పార్లమెంటరీ కార్యకలాపాల పట్ల ఆసక్తి ఉన్నది? జాతీయ స్థాయిలో ఢిల్లీలో కాలుష్యం, మహారాష్ట్రలో దేవేంద్ర ఫడణవీస్ ప్రమాణస్వీకారం, ఢిల్లీ సరిహద్దుల్లో రైతుల ఆందోళన, సిరియాలో తిరుగుబాటు వంటి వార్తలకు వచ్చిన ప్రాధాన్యం కూడా పార్లమెంట్ సమావేశాలకు రావడం లేదు. పార్లమెంట్‌లో ఎంపీలు లిఖిత పూర్వకంగా అడిగే ప్రశ్నల్లో, మంత్రులు ఇచ్చే జవాబుల్లో పస కనబడడం లేదు. అంతా యాంత్రికంగా, మొక్కుబడిగా జరుగుతున్నట్లు కనపడుతోంది. నిజానికి గత కొద్ది సంవత్సరాలుగా పార్లమెంట్‌లో అదుతేమైన ప్రసంగాలు కానీ, చర్చలు కానీ జరిగిన దాఖలాలు లేనే లేవు. ఒకప్పుడు హేమాహేమీలైన నేతలు మాట్లాడుతుంటే మీడియా, అతిథుల గ్యాలరీలు కిక్కిరిసిపోయి కనిపించేవి. ఇప్పుడు పార్లమెంట్ గ్యాలరీలు మీడియా ప్రతినిధులు లేక వెలవెలబోతున్నాయి. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు, అధిక దూరం నడవాల్సి రావడం, పార్లమెంట్‌లో చర్చలు జరగకపోవడం వల్ల మీడియా ప్రతినిధులు ఎప్పుడో కాని వెళ్లవలసిన అవసరం కూడా కనపడడం లేదు. మొదటి లోక్‌సభ సగటున ఏడాదికి 135 రోజులు సమావేశమయితే రాను రానూ ప్రతి లోక్‌సభ సమావేశాలు తగ్గిపోతూ వస్తున్నాయి. 17వ లోక్‌సభ కేవలం 55 రోజుల పాటే సమావేశమైంది. పార్లమెంట్‌లో ఆమోదించే అనేక బిల్లులు ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతాయి. కాని వాటి గురించి కూడా పార్లమెంట్‌లోనూ, బయటా జరగాల్సిన చర్చ జరగడం లేదు. చర్చ లేకుండా వాటిని ఆమోదించినా ఎవరూ పట్టించుకోవడం లేదు. 17వ లోక్‌సభలో 35 శాతం బిల్లులపై కేవలం గంటలోపే చర్చ జరిగి ఆమోదం పొందాయి. 18వ లోక్‌సభ ముగిసే నాటికి పరిస్థితి ఎలా ఉంటుందో ఎవరూ చెప్పలేరు.

అసలు 'మోదీ అదానీ ఏక్ హై' అని పార్లమెంట్‌లో నినాదాలు చేస్తూ, నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్న ప్రతిపక్షాలకు మీడియాలోనూ, బయటా ఎంత ప్రాధాన్యత లభిస్తోంది? అదే సమయంలో కశ్మీర్ స్వతంత్రతను సమర్థించిన అమెరికన్ పారిశ్రామికవేత్త జార్జి సోరోస్‌తో కాంగ్రెస్‌కు సంబంధాలున్నాయని బీజేపీ నేతలు చేస్తున్న వాదనలను ఎంత మంది పట్టించుకుంటున్నారు? నిజానికి ఈ అంశాలు ఎన్నికల ప్రచారంలోనూ చర్చకు వచ్చాయి కాని ఈ ఆరోపణల ఆధారంగా ప్రజలు ఓటింగ్ చేశారని చెప్పేందుకు ఖచ్చితమైన ఆధారాలు ఏమీ లేవు. కాని పార్లమెంట్ సమావేశాల సమయంలోనే వీటిని ప్రస్తావించి సభను భగ్నం చేసేందుకు ఇరు పక్షాలు ఎందుకు పూనుకుంటున్నాయి?

నిజానికి పార్లమెంట్ సజావుగా జరగాలని అధికార ప్రతిపక్షాల్లో ఎవరు అనుకుంటున్నారో చెప్పడం కష్టం. ఉభయ పక్షాలూ తాము అధికారంలో లేనప్పుడు పార్లమెంట్ ప్రతిష్టంభనను ఆయుధంగా వాడుకున్నవారే. 1987లో బోఫోర్స్ కుంభకోణంపై ప్రతిపక్షాలు 45 రోజుల పాటు సభ స్తంభించిపోగా 2010లో శీతాకాల సమావేశాలు మొత్తం 2జీ కుంభకోణంపై అట్టుడికిపోయాయి. 2012లో బొగ్గు కుంభకోణంపై ఆరు రోజుల పాటు సభలు జరగలేదు. అప్పుడు భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ సమావేశాలను స్తంభింపచేసేందుకు వెనుకాడలేదు. 'పార్లమెంట్‌ను స్తంభింపచేయడం ప్రజాస్వామ్యానికి మంచిది. అదేమంత అప్రజాస్వామికం కాదు' అని రాజ్యసభలో ప్రతిపక్ష నేత అరుణ్ జైట్లీ నాడు వ్యాఖ్యానించారు. 'పార్లమెంట్‌ను సరిగ్గా పనిచేసేందుకు అనుమతించకపోవడం కూడా ప్రజాస్వామ్య లక్షణమే' అని లోక్‌సభలో ప్రతిపక్ష నేత సుష్మాస్వరాజ్ కూడా వ్యాఖ్యానించారు. 2001లో తెహెల్కా కుంభకోణంపై కూడా కాంగ్రెస్ 17 రోజులు పార్లమెంట్‌ను స్తంభింపచేసినప్పుడు కూడా తన్ను తాను సమర్థించుకుంది. ఇప్పుడు కూడా పార్లమెంట్ ప్రతిష్టంభనను సమర్థించుకుంటోంది.

నిజానికి బోఫోర్స్, హర్షద్ మెహతా స్టాక్ మార్కెట్ కుంభకోణం 2జీ కుంభకోణాలపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)ని నియమించిన తర్వాత సభలు సజావుగా సాగాయి. జేపీసీలకు తమ పార్టీ సభ్యులే చైర్మన్లుగా ఉంటారని, వాటి ద్వారా ప్రభుత్వాలు క్లీన్ చిట్ ఇప్పించుకోవడం సాధ్యమని తెలిసినప్పటికీ ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం ఎలాంటి పట్టువిడుపులకూ ఆస్కారం కల్పించడం లేదు. అదే సమయంలో ప్రతిపక్షాలు ఒకే అంశంపై చర్చించాలని పట్టుబడుతున్నాయి. ప్రభుత్వం తమ డిమాండ్‌కు ఒప్పుకోనప్పుడు ఇతర అంశాలపైన అయినా చర్చించేందుకు అవి ముందుకు రావడం లేదు. ప్రభుత్వమే ఈ ప్రతిష్టంభనకు కారణమని కొత్తగా సభ్యురాలైన కాంగ్రెస్ నేత ప్రియాంకాగాంధీ వాద్రా కూడా విమర్శించారు. ఎవరూ వెనక్కు తగ్గేందుకు సిద్ధంగా లేనందువల్లే ఈ పరిస్థితి తలెత్తుతోంది. గతంలో ఇందిరాగాంధీ తన ప్రభుత్వాన్ని కుప్పకూల్చడానికి విదేశీ శక్తులు కారణమని తరుచూ ఆరోపించేవారు ఇప్పుడు బీజేపీ కూడా తమ ప్రభుత్వానికి వ్యతిరేకంగా విదేశీ శక్తులు కుట్ర చేస్తున్నాయని ఆరోపిస్తోంది.

దీనివల్ల కొన్ని అవాంఛనీయమైన పరిణామాలు జరుగుతున్నాయి. సోనియాగాంధీకి విదేశీ నిధులపై బీజేపీ అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డా, ఇతర ఎంపీలు సభలో ప్రకటనలు చేయడాన్ని అనుమతించడంతో పాటు రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ ప్రతిపక్షాలపై రాజకీయ వ్యాఖ్యలు చేయడం, మణిపూర్, రైతుల నిరసనపై నోటీసులను తిరస్కరించడం ఒక ఎత్తైతే, రాజ్యసభ చైర్మన్‌పైనే అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష నేతలు నిర?యించడం రాజకీయాలను మరింత అనారోగ్యకరంగా మార్చాయి. కాంగ్రెస్ వైఖరి రాజ్యాంగానికే అవమానమని జగదీప్ ధన్‌ఖడ్ వ్యాఖ్యానించారు. గతంలో వెంకయ్యనాయుడు రాజ్యసభ చైర్మన్‌గా ఉన్నప్పుడు ప్రతిపక్షాలతో స్నేహపూర్వకంగా వ్యవహరించి వారిని శాంతిపచేసేవారు. ఇప్పటి రాజ్యసభ చైర్మన్ అధికార పార్టీ నేతల కన్నా కటువుగా మాట్లాడుతున్నట్లు కనపడుతోంది. అవిశ్వాస తీర్మానంపై చర్చ, ఓటింగ్ జరిగినా ప్రతిపక్షాలు నెగ్గే అవకాశం లేదు అయినప్పటికీ పెద్దల సభ చైర్మన్‌పై అవిశ్వాసం ప్రకటించడం, దానిపై చర్చ జరగడం ఏ మాత్రం ఆరోగ్యకరం కాదు. ఇలా జరగడం పార్లమెంట్ చరిత్రలో మొదటిసారి. అధికార, ప్రతిపక్షాల మధ్య సంబంధాలు ఇంత విషపూరితంగా మారేందుకు ఎవరు కారణం? 18వ పార్లమెంట్ తొలి రెండు సమావేశాలే ఇలా జరిగితే రానున్న అయిదు సంవత్సరాలు ఎంత దారుణంగా మారతాయో చెప్పలేము.

భారత ప్రజాస్వామ్యాన్ని కాపాడడం అనేది దేశ పాలక ప్రతిపక్షాల చేతుల్లో లేదని రోజురోజుకూ స్పష్టమవుతోంది. ఏ ఒక్క రాజకీయ పార్టీ, ఏ ఒక్క రాజకీయ నేతకూ ప్రజాస్వామ్యాన్ని అంతం చేయడం సాధ్యం కాదు. ప్రజాస్వామ్య ఆలయమైన పార్లమెంటు సమావేశాలు, చర్చలు హాస్యాస్పదంగా, విషాదంగా మారకుండా చూడడం ప్రజల బాధ్యత.

# పోలవరం: రివర్స్ నుంచి సాకారం దిశగా..!

2004లో పోలవరం నిర్మాణం ప్రారంభమైనా, 2014లో ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వం పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించాకే, నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో పనులు శరవేగంగా జరిగాయి. 2020 ఫిబ్రవరి 27 నాటికి పోలవరం ప్రధాన ఆనకట్ట నిర్మాణ పనులలో 69.54 శాతం పూర్తయ్యాయని లోక్‌సభకు కేంద్ర జలశక్తి శాఖ మంత్రి తెలిపారు. మిగిలిన పనులను 'ఇరిగేషన్ కాంపోనెంట్' (మిగిలిన ప్రాజెక్టు నిర్మాణ వ్యయం, భూసేకరణ, ఆర్.ఆర్ ప్యాకేజీ వ్యయంతో సహా) కింద కేంద్రమే భరిస్తుందని కూడా సమాచారం ఇచ్చారు. రాష్ట్ర ప్రయోజనాల ద ృష్ట్యా అత్యంత ప్రాముఖ్యత ఇచ్చి పూర్తి చేయాల్సిన ప్రాజెక్టు నిర్మాణం 2019 నుంచి అస్తవ్యస్తంగా మారింది. కేంద్ర జలశక్తి శాఖ, పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) పర్యవేక్షణలో జరుగుతున్న పోలవరం నిర్మాణ పనులలో అవినీతి జరిగిందని ఆరోపిస్తూ గుత్తేదారును మార్చారు. నిజానికి ప్రాజెక్టు నాణ్యతా నియంత్రణ, డిజైన్ల అంశాలు, పర్యవేక్షణ, అనుమతులకు సంబంధించిన అంశాలు పీపీఏ అధీనంలో ఉంటాయి. పోలవరం గుత్తేదారును మారిస్తే ఎలాంటి సమస్యలు వస్తాయో వివరిస్తూ కేంద్ర జలశక్తి శాఖ, పీపీఏ... జగన్ ప్రభుత్వానికి పదేపదే లేఖలు రాసి హెచ్చరించినా, పెడచెవిన పెట్టి 2019లో కొత్త గుత్తేదారు మేఘా సంస్థతో ఒప్పందం చేసుకుని, రివర్స్ టెండర్ ద్వారా ఖజానాకు రూ.628 కోట్లు మిగిల్చినట్లు ప్రచారం చేసుకున్నారు. కాని ఆ తరువాత పని విలువను క్రమంగా పెంచి మొదట్లో ఒప్పందం చేసుకున్న రూ.1548.12 కోట్ల పనుల విలువను ఏకంగా రూ.4637.09 కోట్లకు చేర్చి ప్రభుత్వ ఖజానాపై వేల కోట్ల భారాన్ని మోపారు.

2020 జనవరి 24న పీపీఏ 11వ సమావేశంలో పునరావాస కమిషనర్, పోలవరం చీఫ్ ఇంజనీర్ కలసి 2020 జూన్‌లోగా కాఫర్ డ్యాం నిర్మాణం పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని నాటి పోలవరం అథారిటీ సీఈవో స్పష్టం చేశారు. తరువాత 2020 జూన్ నాటికి ం35.5 మీటర్ల స్థాయికి కాఫర్ డ్యాం నిర్మించేలా పునరావాసం పూర్తి చేయాలని కూడా పోలవరం అథారిటీ 12వ సమావేశంలో పేర్కొన్నా, రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోలేదు. చాలినంత సమయం ఉన్నా ఎగువ, దిగువ కాఫర్ డ్యాంలలో కలిపి మిగిలిన 60 లక్షల క్యూబిక్ మీటర్ల పనిని పూర్తి చేయలేదు. వరదల కన్నా ముందే డయాఫ్రం వాల్ నిర్మించిన ప్రాంతంలో ఇసుకతో నింపి, ఒక బంప్‌లా.. స్పీడ్ బ్రేకర్‌లా తయారు చేయాలని పాజెక్టు అథారిటీ సూచించినా, ఆ రక్షణ చర్యలను రాష్ట్ర అధికారులు విస్మరించారు. అసలు కొత్త గుత్తేదారు మేఘా 2019 మే నుంచి 2020 జూన్ వరకు పనులే ప్రారంభించలేదు. దాంతో 2020 ఆగస్టు%--%అక్టోబర్ మధ్య వచ్చిన వరదలతో డయాఫ్రం వాల్ దెబ్బతిన్నదని నీతి ఆయోగ్ నియమించిన హైదరాబాద్ ఐఐటీ నిపుణుల బ ృందం స్పష్టం చేసింది. దిగువ కాఫర్ డ్యాం సకాలంలో నిర్మించలేకపోయారని పీపీఏ, ఎగువ కాఫర్ డ్యాంలో గ్యాపులు సకాలంలో పూడ్చి ఉంటే ఇంత నష్టం జరిగివుండేది కాదని త ృతీయ పక్షంగా ఉన్న ఐఐటీ నిపుణులు రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పు పట్టారు. గుత్తేదారు మార్పు వల్ల నిర్మాణ పనులలో ఏర్పడిన దీర్ఘ విరామంతో వరుస సమస్యలు ఎదురయ్యాయి. 2023 జూన్‌లో రూ.80 కోట్లతో నిర్మించిన గైడ్‌బండ్ కుంగిపోయింది. గైడ్‌బండ్ కుంగడానికి అందులో భాగంగా చేపట్టిన నిర్మాణాల లోపమే కారణమని పాండ్యా కమిటీ తేల్చింది. ఎగువ కాఫర్ డ్యాంలో ఉన్న గ్యాపులను సకాలంలో పూడ్చనందువల్ల, ప్రధాన డ్యాం నిర్మించాల్సిన చోట పెద్ద పెద్ద అగాధాలు ఏర్పడ్డాయి. చివరకు వరదల వల్ల డయాఫ్రం వాల్ ధ్వంసమై, ప్రాజెక్టు సంక్షోభంలో కూరుకుపోయింది.

పోలవరం వద్ద ప్రతి ఏడాది సముద్రంలో వ ృథాగా కలుస్తున్న మూడు వేల టీఎంసీల గోదావరి జలాలలో కొంతమేర పోలవరం డ్యాంకు మళ్లించి, 194.60 టీఎంసీల నీటిని నిల్వ చేస్తే 30.7 లక్షల ఎకరాలకు సాగునీరు, 7.2 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు, 900 మె.వా విద్యుదుత్పత్తి, గ్రేటర్ విశాఖ, అనకాపల్లి పట్టణాలు, 540 గ్రామాలలోని సుమారు 46.50 లక్షల ప్రజలకు తాగునీరు అందుతుంది. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయగల పోలవరం బహుళార్థ సాధక ప్రాజెక్ట్‌లో రాష్ట్ర ప్రభుత్వ వైఖరి, అధికారుల పనితీరు వల్ల నాలుగు సీజన్లు నష్టపోయామని కేంద్ర జలశక్తి శాఖ సలహాదారు వెదిరె శ్రీరామ్ స్పష్టం చేశారు.

పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి తొలిదశలో 41.15 మీటర్ల ఎత్తుకు నీరు నిల్వ చేయాలంటే ముందుగా 8 మండలాలు, 90 రెవెన్యూ గ్రామాల్లోని 172 ఆవాసాలను ఖాళీ చేయించాలి. వీరికి పునరావాస ప్యాకేజీ అమలు చేయడంతో పాటు అవసరమైన సౌకర్యాలతో ప్రభుత్వం కాలనీలు నిర్మించి, నిర్వాసితులను తరలించాలి. తొలిదశలో తరలించాల్సిన మొత్తం 38,060 కుటుంబాలకు గాను 12 వేల కుటుంబాలను తరలించారు. 48 చోట్ల ప్రారంభించిన 19 వేలకు పైగా ఇళ్ల నిర్మాణం గత సర్కారు హయాంలో నిలిచిపోయింది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం కొత్త డీపీఆర్ ఆమోదించి, అడ్వాన్సు నిధులు విడుదల చేయడంతో ప్రాజెక్టు నిర్మాణ పనులతో పాటు పునరావాస కాలనీల నిర్మాణం ఊపందుకుంది. రహదారులు భవనాల శాఖ, పంచాయతీ రాజ్, గిరిజన సంక్షేమ శాఖ, ఏపీఈడబ్ల్యూఐడీసీ, రాష్ట్ర గ ృహ నిర్మాణ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పోలవరాన్ని ఆనుకుని ఉన్న వివిధ ప్రాంతాల్లో పునరావాస కాలనీలు నిర్మిస్తున్నారు. ఇదిలావుండగా పోలవరం ప్రాజెక్టులో కేంద్ర అనుమతులు ఉల్లంఘించి రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టిన రూ.984.44 కోట్ల బిల్లులను ప్రాజెక్టు అథారిటీ తిరస్కరించింది.

సంక్లిష్టమైన పోలవరం నిర్మాణానికి డిజైన్ల పరంగా, సాంకేతికంగా, నిర్దేశిత బాధ్యతతో విధులు నిర్వహించే అనుభవం ఉన్న అధికార బ ృందం కీలకం. సరైన సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి ప్రతి పనిని పకడ్బందీగా పర్యవేక్షించాలి. కానీ పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. నిర్మాణ, పర్యవేక్షణ పరంగా తలెత్తిన అనేక లోపాల వల్ల పోలవరం నిర్మాణం అగమ్యగోచరంగా మారింది. గైడ్ బండ్ కుంగిన విషయంలో కేంద్ర జల సంఘంలో ఒక చీఫ్ ఇంజనీర్, ఒక డైరెక్టర్, ఒక డిప్యూటీ డైరెక్టర్‌పై చర్యలు తీసుకున్నారు. నిర్లక్ష్యంతో పోలవరం ప్రాజెక్టు అథారిటీ, కేంద్ర జలశక్తి శాఖ ఆదేశాలను పాటించకుండా, నిర్మాణ పనులను సవ్యంగా పర్యవేక్షించని అధికారులపై రాష్ట్ర ప్రభుత్వపరంగా ఇప్పటి వరకు చర్యలు లేవు. 2027 లోపు పోలవరం నిర్మాణం సాకారం కావాలంటే ప్రతి అంశంలో ప్రభుత్వం సునిశితంగా వ్యవహరించాలి. ఆ దిశగా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఆశిద్దాం.

Sub Editer :M Mahesh Babu, Sai Aishwaryam Apartment,Near Bharatha Matha Temple B block,Flat no 105, Tekke,Nandyal- (Dist)APPin.code:518501 Cell No: 9849499960 9059696959